సంపుటి : 18
సంచిక : 121
Vol : 18
Issue : 121

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, మంగళవారం 7 జూలై 2026
Warangal, Tuesday 7 July 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859




# ముహూర్తం ఖరారు

- త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు
- కొనసాగుతున్న ట్రయల్‌రన్
- రైల్వేలో కొత్త విప్లవం
- పట్టలెక్కేందుకు సిద్ధమవుతున్న ప్రాజెక్ట్

7వ పేజీలో..

# ఆ నగరాల్లో అత్యధిక ధనవంతులు

- మిడిల్‌క్లాస్ జనంలో హైదరాబాద్ టాప్
- సగటు కుటుంబ ఆదాయంలో బెంగళూరు ఫస్ట్
- సగటు గృహ వినియోగ ఖర్చులో సూరత్ టాప్



పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : తెలంగాణ రాజధాని హైదరాబాద్.. భారత్ లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నగరాల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ మహానగరంలో దాదాపు కోటీ 20 లక్షల మంది వరకు జనాభా ఉంది.ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు బిహార్, యూపీ, పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది ఉద్యోగం, ఉపాధి కోసం ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. అందుకే హైదరాబాద్ ను మిని ఇండియా అని పిలుస్తుంటారు. అలాగే భారత్ లోని మెట్రో నగరాల్లో హైదరాబాద్ నాలుగోస్థానంలో ఉంది. ఇక నగరంలో ప్రపంచ స్థాయి కంపెనీలు అయిన గూగుల్, ఇన్ ఫోసిస్, విప్రో, టీసీఎస్, మైక్రోసాఫ్ట్, నెట్ ఫ్లిక్స్‌లు (మిగతా 7లో...)

# జైలు నుంచి ఖైదీ పరార్

- సినీ ఫక్కీలో గోడదూకిన పోక్సో ఖైదీ
- టవల్స్ ముడివేసి పారిపోయిన వైనం
- ప్రియురాలిని కలిసేందుకే తప్పించుకున్నాడా?
- బాత్రూంకని చెప్పి పరార్



పీపుల్స్‌డైరీ–మహబూబ్‌నగర్ : అత్యంత భద్రతల నడుమ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సబ్–జైల్లో సంచలన సంఘటన చోటుచేసుకుంది. జైలు నిబంధనలను, కఠిన నిఘాను తలదన్నుతూ ఒక రిమాండ్ ఖైదీ సినీ ఫక్కీలో జైలు గోడ దూకి పరారయ్యాడు. పోక్సో చట్టం కింద అరెస్టయి ఇక్కడే శిక్ష అనుభవిస్తున్న సదరు ఖైదీ.. జైలు అధికారులను బురిడీ కొట్టించి మరీ జంప్ అయ్యాడు. వనపర్తి జిల్లాలోని ఒక సఖి కేంద్రంలో ఉన్న తన ప్రియురాలిని కలుసుకోవాలనే ఉద్దేశంతోనే అతను ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ భద్రతా లోపంపై ఉన్నతాధికారులు (మిగతా 7లో...)

# రైతు సమయస్ఫూర్తి...

- అకస్మాత్తుగా సింహం దాడి
- చాకచక్యంగా తప్పించుకున్నాడుగా..
- చూసినవాళ్లంతా షాక్...
- ఘటనకు సంబంధించిన వీడియో వైరల్



పీపుల్స్‌డైరీ–భావనగర్ : గుజరాత్ రాష్ట్రం భావనగర్ జిల్లాలోని గర్జియా గ్రామంలో జరిగిన ఓ ఘటన సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఒక సింహం యువకుడిపై దాడి చేయడం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. వివరాల ప్రకారం, యువకుడు తన ఇంటి బయట ఉన్న సమయంలో అడవిలోంచి వచ్చిన ఓ సింహం అకస్మాత్తుగా అతడిపై దాడి చేసింది. ఈ దాడితో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళన నెలకొంది. చుట్టుపక్కల ఉన్న (మిగతా 7లో...)

# బహ్రెయిన్ బీచ్‌లో నిజాబామాద్ వాసి మృతి..



- నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాస్ తోట
- గంటలోపే మృతదేహాన్ని వెలికితీసిన బహ్రెయిన్ కోస్ట్‌గార్డ్

2లో



2వ పేజీలో..

# బాబాయి అండా దం[డ]దా?

ములుగు ప్రతినిధి, (పీపుల్స్ డైరీ) :

- ఎక్కడుందో తెలియని భూమికి సైతం పట్టా మంజూరు
- బాబాయి అండగా.. భూ కబ్జాలు దండిగా...
- బ్యాంకుల్లో లక్షల రూపాయలు రుణాలు పొందుతున్న వైనం!
- వాడగూడెం (జెడ్) రెవెన్యూ గ్రామంలో 16 ఎకరాల పట్టా దోపిడి?
- మరికల (జెడ్) సర్వే నం. 9లో కూడా 15 ఎకరాలు కబ్జా!
- కుటుంబ సభ్యుల చేతుల్లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా?
- సర్వే నంబర్లు 116, 9 లలో భారీగా జరిగిన అక్రమాలు
- ఎంతోకాలంగా వివిధ రూపాల్లో కలెక్టర్లకు అందుతున్న ఫిర్యాదులు
- ఉన్నతాధికారుల పనితీరుపై ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు
- త్వరలో పోరుబాటకు సిద్ధమంటున్న ఆదివాసీ నాయకులు



పీపుల్స్‌డైరీ (ములుగు) నిఘా టీం

# మేసేస్టారు...!

- గురువు గుప్పిట్లో ఇసుక సొసైటీలు?
- ఈ మాస్టారు లెక్కలే వేరయా...

- బడి పాఠాలు వదిలి ఇసుక సొసైటీల్లో పెత్తనాలు...
- బీఆర్ఎస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ పేరుతో ఇసుక దందా...?
- ఆందోళనలో గిరిజన ఇసుక సొసైటీలు...
- జిల్లా వ్యాప్తంగా అన్ని సెటిల్మెంట్లకు ఆయనే కేరాఫ్
- అతడిపై చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్

2వ పేజీలో..

బడి గంట మోగినప్పుడు గురువు తరగతిలో ఉండాలి, ఇసుక గుట్టల నీడలో కాదు... విద్యార్థి ప్రశ్నకు సారు సమాధానం చెప్పాలేగానీ సెటిల్మెంట్‌లకు కాదు.... గిరిజనుడి చెమటతో వచ్చిన ఇసుక గిరిజనుడి ఇంటికే వెలుగు కావాలి, కొంతమంది జేబుల్లో చీకటిగా మిగలకూడదు. నల్లబల్లపై లెక్కలు నేర్పాల్సిన వాడు, సొసైటీల లాభనష్టాల లెక్కలు వేస్తే, విద్యకు విలువ తగ్గి విలువలే ఇసుకలో కలిసిపోతాయి. బాలల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన గురువు, దందా దారుల్లో నడిస్తే బడి గంట కూడా వేదనను మోగిస్తుంది. బాధితులు పోరాట పిడికిళ్లు బిగిస్తారు...

# బాబాయి అండా దం(డ)దా...

**వారసత్వం గోరంతైనా... వాంఛ మాత్రం కొండంతైంది... ప్రజల భూమిని మింగేయాలని, పదవుల నీడలో పన్నిన పన్నాగమైంది. బాబాయి పేరు కవచమైతే, చట్టం కాగితమై ముడుచుకుంది... 1/70 చట్టం గిరిజన గుండెను కాపాడాలనుకుంది, కానీ అధికారుల కలాలు దాన్నే ఖననం చేశాయి. లేని భూమికి పట్టా పుట్టింది... లేని పొలానికి పంట పండింది... కాగితాలపై గీసిన గీతలతో లక్షల రుణాలు నవ్వుకుంటూ వచ్చాయి. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి... అది కొందరి జాగీరు కాదు... కానీ కబ్జాల కత్తి పదునెక్కితే న్యాయం కూడా నిశ్శబ్దమైపోయింది.**

**ములుగు ప్రతినిధి, జూలై 6(పీపుల్స్ డైరీ) :** రాజకీయాల్లో కాస్త ఎదిగిన వ్యక్తి తెలిసి ఉంటేనే అతని పేరు చెప్పుకొని అవినీతి పనులు చేస్తూ సంపాదించుకునే వారు విపరీతంగా ఉంటారు. అలాంటి వ్యక్తి తన కుటుంబంలో ఉంటే చేసే దారుణాలను అంచనా వేయడం అసాధ్యమే అవుతుంది.

ములుగు జిల్లాలోని వెంకటాపురం ఏజెన్సీలో యువనేతగా చెప్పుకునే వ్యక్తి చేస్తున్న భూ దందాలు అన్నీ ఇన్నీ కాదనే చెప్పాలి. వారసత్వంగా సంక్రమించిన భూములు గోరంత అయితే.. తన బాబాయి అండ చూసుకొని ఆక్రమించిన ప్రభుత్వ భూములు అనంతంగా ఉన్నాయి. వెంకటాపురం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ, 1/70 చట్టం అమలులో ఉన్నప్పటికీ ఈ నేత దుర్బుద్ధి ముందు అవన్నీ చిత్తు అవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ భూములను కబ్జా చేయడం.. ఆక్రమించడం.. ఒక ఎత్తు అయితే ఎక్కడుందో.. అసలు ఉందో లేదో తెలియని భూములకు పట్టాలు పొందడం.. వాటితో బ్యాంకుల్లో లక్షల రూపాయల రుణాలు పొందటం ఈ నేత సూపర్ స్కెచ్ గా అప్పులు సైతం వాపోవడం గమనార్హం.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేరు మోసిన ఓ మాజీ ప్రజాప్రతినిధి ఇతనికి బాబాయి కావడంతో ఆటలు సాగుతున్నాయని అనడంలో అతిశయోక్తి లేదు. ఈ ప్రాంతంలో బలమైన చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ వాటికి నిప్పు పెట్టి.. అధికారుల కంచాల్లో కాసులు పెట్టి.. తిరగబడిన వారిపై కేసులు ఉంటాయని బెదరగొట్టి.. ప్రభుత్వ భూములను చెరబట్టి ఎదుగుతున్న ఈ నేతకు అడ్డుకట్ట వేయక పోవడం ఏజెన్సీ ప్రజలను ఆందోళనకి గురి చేస్తున్న అంశం.



### 116లో 16 ఎకరాలు అక్రమ పట్టా..

వాడగూడెం (జెడ్) రెవిన్యూ గ్రామం సర్వే నంబర్ 116 లో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని రికార్డులు చెబుతున్నాయి. ఈ భూమిలో గిరిజనులకు కొంత అసైన్మెంట్ కాగా, మిగిలిన భూమిలో కొందరు ఎస్సి, ఎస్టి, బీసీ మైనార్టీలకు చెందిన సన్న, చిన్నకారు రైతుల చేతుల్లో భూమి సేద్యంలో ఉంది. 1970 కంటే ముందు గానీ, తర్వాత గానీ ఈ నేతకు సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరు కూడా ఇక్కడి భూమిలో సాగు చేసినట్లు.. వారి స్వాధీనంలో ఉన్నట్లు.. కనీసం రెవిన్యూ రికార్డులలో వారి పేరు మీద నమోదు అయినట్లు లేదు. ఉన్నలంగా ఒకేసారి 16 ఎకరాల భూమి పట్టా ఫలితంగా నేతకు మేతగా రావడం రెవెన్యూ అధికారుల చేతివాటాన్ని బహిర్గతం చేస్తుంది. విచిత్రం ఏమిటంటే ఈ పదహారు ఎకరాలు భూమి ఎక్కడుందో ఈ నేతకే కాదు.. భూమిపై నివసించే నర మానవునికి కూడా తెలియదని వాదన ప్రచారంలో ఉంది. లేని భూమికి అక్రమంగా సృష్టించిన కాగితాలతో.. అధికారుల అండతో.. బాబాయి దీవెనలతో పట్టా సాధించాడనే విషయాన్ని ములుగు జిల్లా అంత కోడై కూస్తున్నప్పటికీ, అది ఉన్నతాధికారుల చెవులకు వినిపించకపోవడం విడ్డూరాన్ని కలిగిస్తుంది. పొందిన పట్టాను అందుబాటులో ఉన్న బ్యాంకులో పెట్టి లక్షల రూపాయల రుణం పొందినట్లు కూడా సమాచారం. ఇలా అన్ని విధాలుగా అక్రమ ఆస్తులు పోగు చేసుకుంటున్న ఇతని తీరు వర్ణనాతీతం.

### మరికల 9లో 15 ఎకరాలు కబ్జా..

ప్రతిసారి లేని భూమికి పట్టా పొందటం సరికాదని అనుకున్నాడో ఏమో..! ఈసారి ఆక్రమించి పట్టా సాధించాలని పన్నాగం రచించినట్లు ఉన్నాడు. అనుకున్నది నిజం చేసేందుకు మరికల్ (జెడ్) సర్వేనెంబర్ 9లో ప్రభుత్వ భూమి పై కన్నేసి అందులో సుమారు 15 ఎకరాల భూమిని మింగేశాడు. ఈ భూమిలో ఇతను ఒక్కడే కాకుండా ఇతని బంధువులకు, అనుచరులకు సైతం కొందరికి ప్రభుత్వ భూమిలో వాటాలు పంచినట్లు తెలుస్తుంది. వీరందరి ఆక్రమణలో ఉన్న భూమి సుమారు 50 ఎకరాలుగా ఉంటుందని వాదన బలంగా వినిపిస్తుంది.

### కలెక్టర్లకు ఫిర్యాదులు..

వాడగూడెం, మరికల సర్వే నంబర్లు వరుసగా 116, 9లలో గల ప్రభుత్వ భూముల్లో భారీగా అవకతవకలు జరిగాయి అంటూ సుదీర్ఘకాలంగా ఆదివాసి సంఘాల ఫిర్యాదులు, వివిధ వార్త పత్రికల్లో ప్రచురిస్తున్న కథనాలు కలెక్టర్ల చెంతకు చేరుతున్నాయి. ఆ భూములపై విచారణ ఉంటుందని చెబుతున్న కలెక్టర్లు మాటలకే పరిమితమవుతున్నారనేది ఆదివాసీ నాయకుల వాదన. ఉన్నతాధికారుల పనితీరు కూడా నాయకుల వాదనతో ఏకిభవించేలాగానే ఉందని చెప్పొచ్చు. ఈ ప్రభుత్వ భూముల్లో అక్రమాలు జరగడం బహిరంగ రహస్యంగానే ఉన్నప్పటికీ, అధికారులు ఎవరూ కూడా విచారణ చేపట్టేందుకు సిద్ధంగా లేరనేది వారి పని తనమే ప్రజల కళ్ళకు చూపిస్తుంది.

- ఎక్కడుందో తెలియని భూమికి సైతం పట్టా మంజూరు
- బాబాయి అండగా.. భూ కబ్జాలు దండిగా...
- బ్యాంకుల్లో లక్షల రూపాయలు రుణాలు పొందుతున్న వైనం
- వాడగూడెం (జెడ్) రెవెన్యూ గ్రామంలో 16 ఎకరాల పేరిట పట్టా దోపిడి
- మరికల (జెడ్) సర్వే నం. 9లో కూడా 15 ఎకరాలు కబ్జా
- కుటుంబ సభ్యుల చేతుల్లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా
- సర్వే నంబర్లు 116, 9 లలో భారీగా జరిగిన అక్రమాలు
- ఎంతోకాలంగా వివిధ రూపాల్లో కలెక్టర్లకు అందుతున్న ఫిర్యాదులు
- ఉన్నతాధికారుల పనితీరుపై ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు
- త్వరలో పోరుబాటకు సిద్ధమంటున్న ఆదివాసీ నాయకులు

ఫిర్యాదులు అందించి విసిగిపోయిన కొందరు గిరిజన నాయకులు బలమైన పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పీపుల్స్ డైరీ దినపత్రికు తెలిపారు. ఇకనైనా ఈ అంశంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.


# మే'సే'స్టారు!

- గురువు గుప్పిట్లో ఇసుక సొసైటీలు?
- ఈ మాస్టారు లెక్కలే వేరయా...
- బడి పాఠాలు వదిలి ఇసుక సొసైటీల్లో పెత్తనాలు...
- బీఆర్ఎస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ పేరుతో ఇసుక దందా...?
- ఆందోళనలో గిరిజన ఇసుక సొసైటీలు...
- జిల్లా వ్యాప్తంగా అన్ని సెటిల్మెంట్లకు ఆయనే కేరాఫ్
- అతడిపై చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్

**పీపుల్స్‌డైరీ, నిఘా టీం (ములుగు) :** పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక మాజీ కార్పొరేషన్ చైర్మన్ పేరును అడ్డం పెట్టుకొని ములుగు జిల్లాలోని గిరిజన ఇసుక సొసైటీల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.

జిల్లాలోని వివిధ గిరిజన ఇసుక సొసైటీల్లో పని చేస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్లు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. ప్రతి సొసైటీ నుండి కచ్చితంగా వాటా ఇవ్వాల్సిందేనని, లేకుంటే ప్రెస్ మీట్లు పెట్టించి క్వారీలు నడవకుండా అడ్డుకుంటామని బహిరంగంగా బెదిరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. "మీ సొసైటీకి ఎంత మిగులుతుంది, మాకు ఎంత ఇస్తారు" అనే లెక్కలతోనే అన్ని సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికులు మరో సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రజలు ఏ పని చేసుకోవాలన్నా, ఏ అభివృద్ధి పని చేపట్టాలన్నా ఆ ఉపాధ్యాయుడికి పైకం కట్టాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. ఆయన అనుమతి లేకుండా ఏ పనీ జరగడం లేదని, దీనితో గ్రామాల్లో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు.




ఉపాధ్యాయ వృత్తిని పక్కన పెట్టి నిత్యం ఇసుక దందాలతోనే కాలం గడుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో కూడా సరిగా తెలియని పరిస్థితి ఉందని, కానీ ఏ సొసైటీలో ఎంత ఇసుక తీస్తున్నారో మాత్రం క్షుణ్ణంగా తెలుసని గ్రామస్థులు మండిపడుతున్నారు. దీనివల్ల గిరిజన ప్రాంతాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక సొసైటీల వ్యవహారాలకు ఉపాధ్యాయుడికి ఉన్న సంబంధం ఏమిటని కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. తమను భయపెట్టేందుకు గిరిజన ప్రాంతాలకు సంబంధించిన 1/70 చట్టం పేరును వాడుతున్నారని ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగే అన్ని సెటిల్మెంట్లకు ఆయనే కేరాఫ్ అడ్రస్ అనే ప్రచారం బలంగా ఉందని, దీనితో రైజింగ్ కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు చెబుతున్నారు.

గిరిజన సొసైటీలపై పెత్తనం కారణంగా అసలు లబ్ధిదారులకే ఒరిగేదేమీ లేకుండా పోతుందని గిరిజన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం ఇచ్చిన సొసైటీలను కొందరు వ్యక్తులు తమ సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు కూడా ఆగిపోతున్నాయని వాపోతున్నారు.

ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, ఒక ప్రత్యేక బృందంతో పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని గిరిజన సొసైటీలను రాజకీయ జోక్యం లేకుండా స్వేచ్ఛగా నడిచేలా చూడాలని కోరుతున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు...

# బహ్రెయిన్ బీచ్‌లో నిజామాబాద్ వాసి మృతి..

## నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాస్ తోట

## గంటలోపే మృతదేహాన్ని వెలికితీసిన బహ్రెయిన్ కోస్ట్‌గార్డ్



**పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ :** ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లిన తెలంగాణకు చెందిన ఒక కార్మికుడు అక్కడ జరిగిన ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. బహ్రెయిన్‌లోని దుర్రత్ అల్ బహ్రెయిన్ సముద్ర తీరంలో జరిగిన ఒక అవాంఛనీయ ప్రమాదంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ తోట అనే వ్యక్తి నీటిలో మునిగి జలసమాధి అయ్యాడు. సుదూర ప్రాంతంలో కుటుంబ భవిష్యత్తు కోసం కష్టపడుతున్న యువకుడు ఇలా అకస్మాత్తుగా సముద్రపు అలల మధ్య ప్రాణాలు కోల్పోవడంతో ఆయన స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ తోట ఉపాధి నిమిత్తం 2019లో బహ్రెయిన్‌కు వెళ్లారు. అక్కడ ప్రముఖ నిర్మాణ మరియు నిర్వహణ సంస్థ అయిన ఎంఏసీ (ఎమ్ఏసీ) కంపెనీలో ఉద్యోగం సంపాదించారు. ఆ సంస్థకు చెందిన ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఆపరేటర్‌గా 2019 నవంబర్ 26 వ తేదీన శ్రీనివాస్ విధుల్లో చేరారు. గత ఐదేళ్లకు పైగా అదే సంస్థలో నమ్మకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ తోటి కార్మికులతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

అయితే వారాంతపు సెలవులో కాస్త ఖాళీ సమయం దొరకడంతో ఆయన.. దుర్రత్ అల్ బహ్రెయిన్ సముద్ర తీరానికి వెళ్లారు. ఈక్రమంలోనే ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీనివాస్ తోట అకస్మాత్తుగా అలల తాకిడికి గురై నీటిలో మునిగిపోయారు. విషయం గుర్తించిన స్థానికులు వెంటనే.. ఈ ప్రమాదంపై సమాచారం అందించారు. ఇలా హుటాహుటిన రంగంలోకి దిగిన బహ్రెయిన్ కోస్ట్‌గార్డ్ రెస్క్యూ బృందాలు.. తీర ప్రాంతంలో ముమ్మరంగా గాలించి శ్రీనివాస్ మృతదేహాన్ని వెలికితీశాయి. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. మరోవైపు బహ్రెయిన్ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీనివాస్ తోట ఆకస్మిక మరణంపై ఆయన పని చేస్తున్న 'ఎమ్ఏసీ' సంస్థ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సంస్థ అభివృద్ధిలో భాగస్వామి అయిన ఒక మంచి ఉద్యోగిని కోల్పోవడం బాధాకరమంటూ యాజమాన్యం ఆయన మృతికి సంతాపం ప్రకటించింది. అంతేకాకుండా ఆయన కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేసింది. ప్రస్తుతం బహ్రెయిన్ అధికారుల పర్యవేక్షణలో చట్టపరమైన ప్రక్రియలు జరుగుతుండగా.. శ్రీనివాస్ తోట మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి చేర్చడానికి గల్ఫ్ సంక్షేమ సంఘాలు, భారత రాయబార కార్యాలయ అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.



# మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో లాంగ్ స్టాండ్ ఎస్‌బీ ఎస్సై

- గత కొన్నేండ్లుగా అక్కడే తిష్ట
- ఏఎస్సై స్థాయి నుండి ఎస్సై... స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వరకు..?
- ఒకే దగ్గర విధులు.. చక్రం తిప్పుతున్న సదరు ఎస్‌బీ ఎస్సై
- హోంగార్డుతో చెట్టా పట్టాల్... స్టేషన్ రైటర్ గా బాధ్యతలు
- ఎస్‌బీ ఎస్సైతో సహా పాగా వేసిన సదరు హోం గార్డు
- ఐనవోలు పోలీస్ స్టేషన్‌లో చక్రం తిప్పుతున్న చక్రదారి
- పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన లాంగ్ స్టాండింగ్
- వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి సారించేనా?

**వివరాలు... వచ్చే సంచికలో**



# మేడిగడ్డకు చేరుతున్న భారీ వరద

**పీపుల్స్‌డైరీ-భూపాలపల్లి :** ఎగవున కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌కు వరద వచ్చి చేరుతున్నది. సోమవారం 62 వేల 700 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా బరాజ్‌లోని 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో భారీ నీటిపారుదల శాఖ అధికారులు దిగివకు వరద నీటిని విడుదల చేస్తున్నట్టు సమాచారం.

పీపుల్స్ డైరీ
వరంగల్
మంగళవారం, 7 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 121


# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**హసన్‌పర్తి, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా హసన్‌పర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళు లర్పించారు. మండల అధ్యక్షుడు మారం తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్ర మానికి రాష్ట్ర నాయకుడు, మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడిగా దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి బూత్‌ను మరింత శక్తివంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యుడు దాసరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి చెల్పూర్ శంకర్, కార్యదర్శులు దాది మధుసూదన్, ఒజ్జ కుమార్, నాయకులు చకిలం రాజేశ్వరరావు, గుర్రాల చంద్రమౌళి, పెద్దమ్మ నాగరాజు, పెద్దమ్మ శ్రీనివాస్, మట్టెడ సుమన్, శీలం బిక్షపతి, ఆర్మీ శ్రీనివాస్, కందుకూరి శ్రీకాంత్, యాటకాల రమేష్, చొక్కం మహేందర్, కుంబర్కర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

- రాష్ట్రంలో సీఎం అన్నదమ్ములు జిల్లాలో ..ఎమ్మెల్యే బామ్మర్దులు రాజ్యమేలుతున్నారు
- యూరియా యాప్ రద్దు చేయాలి...
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..

**భూపాలపల్లి జూలై 06 పీపుల్స్ డైరీ :** మక్కల కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి, రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, మరియు చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా మాట్లాడుతూ...

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సొంతంగా హమాలీ, రవాణా తదితర ఖర్చులు భరించినప్పటికీ, గోదాంలలో స్థలం లేదని చెప్పి ఒక చోటు నుంచి మరో చోటుకు తిప్పి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, రైతులకు చెల్లించాల్సిన బిల్లుల్లో అక్రమంగా కోతలు విధించి ఒక్కో రైతుకు సుమారు రూ. 10 వేల వరకు నష్టం కలిగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు రావాల్సిన మొత్తాన్ని పూర్తి స్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూరి యా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ విధానం వల్ల సెల్‌ఫోన్ వినియోగం తెలియని, సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని పేర్కొ న్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న సుల భమైన విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని ప్రభు త్వాన్ని కోరారు. రాష్ట్రంలో సీఎం అన్నదమ్ముల రాజ్యం నడుస్తుంటే, భూపాలపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే బామ్మర్దుల రాజ్యం కొనసాగుతోందని విమర్శించారు .రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండి పడ్డారు. రైతుల హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ, తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు

**భూపాలపల్లి జూలై 06 పీపుల్స్ డైరీ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బొగ్గు గనుల వేలం విధానానికి వ్యతిరేకంగా, అలాగే సింగరేణి ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేపట్టిన ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ మరియు తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బీసీఎస్సీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి అధికారులు, ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని పేర్కొన్నారు. వెంటనే జీతాల ఎక్స్‌గ్రేషియా పెంపును అమలు చేయాలని, జీతంలో భాగమైన పీఆర్‌పీని పెంచి చెల్లించాలని, పారదర్శకమైన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ అని, అలాంటి సంస్థలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని ప్రజాస్వామ్య శక్తులు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సి ఎస్సీ ఎస్టీ జే ఏ సీ జిల్లా కో కన్వీనర్ జోగుల సమ్మయ్య కొత్తూరి రవీందర్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా నాయకులు శిలపాక హరీష్, మేకల ఓంకార్ రేణుకుంట్ల మహేష్ పక్కల రాజేందర్ పాల్గొన్నారు



# డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

- దేశ సమైక్యతకు జీవితాన్ని అంకితం చేసిన మహానేత డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి
- జల్లి శైలజ హరినాథ్, శ్రీశైలం యాదవ్, గౌరారం జగన్ గౌడ్

**మేడ్చల్, జూలై 6(పీపుల్స్ డైరీ) :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన మహానేత డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి దేశ సమైక్యత కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జల్లి శైలజ హరినాథ్, ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్ మాట్లాడుతూ, డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత, జాతీయ ఐక్యత కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత దేశభక్తుడని కొనియాడారు. “ఏక్ దేశ్ మే దో విధాన్, దో నిశాన్, దో ప్రధాన్ నహీ చలేగా” అనే నినాదంతో దేశ సమైక్యత కోసం నిరంతరం పోరాడిన ఆయన, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని వ్యతిరేకిస్తూ దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని గుర్తు చేశారు. డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు ప్రతి భారతీయుడికి ఆదర్శమని, యువత దేశభక్తి, సేవాభావంతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, జాతీయత భావనను బలోపేతం చేయడంలో ఆయన ఆలోచనలు నేటికీ మార్గ దర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నందా రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కోశాధికారి లవంగ శ్రీకాంత్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాగం అర్జున్, జిల్లా నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, ఎల్లంపేట మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మహేష్, మేడ్చల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమదాసు, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, కార్యదర్శులు డి. సాయి, బండి విష్ణు, యువ మోర్చ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ధాత్రిక లక్ష్మణ్ వంజరి, మహిళా మోర్చ నాయకులు పుష్ప మల్లారెడ్డి, తోట అనిత, సాదామణి నరేందర్, ఎన్.ఎస్. గౌడ్, రతన్ రాథోడ్, బొజ్జ వంశీ రెడ్డి, అర్జున్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరస్మరణీయం

వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



**మేడ్చల్, జూలై 6 (పీపుల్స్ డైరీ):** భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ వద్ద, కిష్టాపూర్ గ్రామంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయ, సామాజిక రంగాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత అని కొనియాడారు. అట్టడుగు వర్గాల సంక్షేమం, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం అవిశ్రాంతంగా శ్రమించారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు దేశ అభివృద్ధికి దోహదపడటమే కాకుండా, హరిత విప్లవం ద్వారా వ్యవసాయ రంగం బలోపేతానికి కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమ-సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, 298 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్ వంజరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు శ్రీకాంత్ (చింటు), సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు



**ఏటూరు నాగారం జూలై 6 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర మంత్రి సీతక్క , డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ ల సూచనల మేరకు కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచర్ల బాబు గృహ ప్రవేశానికి హాజరైనా మండల కాంగ్రేస్ నాయకులు, ఈ నూతన గృహప్రవేశానికి వారి కుటుం బానికి ఆయురారోగ్యలు, అష్టైశ్వార్యాలు, సిరిసంపదలు, మరియు సుఖసం తోషాలు, వెల్లివిరియాలని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ సీనియర్ నాయకులు ఎండీ, అప్సర్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వర్ రావు, ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు డేగల బాణయ్య, కంతనపల్లి సర్పంచ్ చింత చంద్రయ్య, మండల నాయకులు గాయం రాజబాబు, చిట్యాల అరుణ్ కుమార్,జాడి వెంకట్,సుధాకర్, సిద్దబోయిన సాగర్, యూత్ నాయకులు తోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు నమోదు చేసుకున్నా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జూలై 06 పీపుల్స్ డైరీ :** స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# బొగత జలపాతానికి జలకళ



**ఏటూరు నాగారం జూలై 6 ( పీపుల్స్ డైరీ) :** వాజేడు మండలం లోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగరాగా పేరు గాంచిన బొగత జలపాతానికి ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకి కొత్త నీరు చేరి కనువిందు చేస్తుంది. పర్యాటక ప్రాంతం కావడంతో పర్యాటకుల తాకిడి సైతం మొదలైంది. వచ్చిన సందర్శకులు ప్రకృతి ఒడిలో ఉన్న బొగత అందాలు చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏజెన్సీలో ఇంకా పూర్తి స్థాయి వర్షపాతం ఇంకా నమోదు కాకపోవడంతో బొగతలో ఇంకా పూర్తి స్థాయి నీరు చేరలేదు వచ్చిన పర్యాటకులు ఉన్నదాంట్లో సంతృప్తి చెంది వెనుదిరుగుతున్నారు..

# మిస్సింగ్ మొబైల్స్‌ను బాధితులకు అందచేత

మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలి- ఎస్ పి సుధీర్ రామనాధ్ కేకన్




**ఏటూరు నాగారం జూలై 6 (పీపుల్స్ డైరీ) :** ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఎవరైనా దొంగలించిన బాధితులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చెయ్యాలని జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాధ్ అన్నారు. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో 15 మంది మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా ఐటీ కోర్ టీం సహాయంతో గుర్తించి బాధితులకు సోమవారం సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందికి మిస్సింగ్ మొబైల్స్ రికవరీపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత వస్తువుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బందిని, ఐటి కోర్ టీమ్ ను అభినందిస్తూ వారి కృషి వల్ల తక్కువ సమయంలోనే మొబైల్ ఫోన్లు తిరిగి సాధించగలిగామని అన్నారు. ఈ కార్యక్రమాలలో కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్ఐ స్వామి,ములుగు ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతుడి ఆచూకీ కోసం మేడ్చల్ పోలీసుల విజ్ఞప్తి



**మేడ్చల్, జూలై 6(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి సెయింట్ క్లారెట్ స్కూల్ సమీపంలో జూన్ 27, 2026 తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు పురుషుడు కాగా, వయస్సు సుమారు 35 సంవత్సరాలు, ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు, చామనచాయ రంగు కలిగి ఉన్నట్లు వెల్లడించారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించినా లేదా అతని కుటుంబ సభ్యులు, బంధువుల వివరాలు తెలిసినా వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్‌ను లేదా దర్యాప్తు అధికారి ఎస్ఐ కె. భానుచందర్ గౌడ్‌ను 8712571843, 8712663280 నంబర్లలో సంప్రదించాలని, అత్యవసర సేవల కోసం 100 లేదా 112కు సమాచారం అందిం చాలని మేడ్చల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నూతన మండల అధ్యక్షుడుని సన్మానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**ఆళ్ళపల్లి జులై 6(పీపుల్స్ డైరీ) :** ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వాసం శ్రీకాంత్ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వాసం శ్రీకాంత్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఆళ్ళపల్లి మండలంలో పార్టీ మరింత బలోపేతం కావడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే పాయం శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుర వెంకన్న ముత్తిలింగం ,తాళ్లపల్లి కృష్ణారి ఉల్లోజు భరత్, బుర్ల రవి, సాయి , రాము సత్యనారాయణ, ఇందు కుమార్, మహిళ నాయకురాలు కెకర్ల సునీత ,పానుగంటి మంగ ,ఆళ్ళపల్లి సర్పంచ్ వాసం సుస్మిత తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణ చర్యలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



**మేడ్చల్ కీసర జూలై 6 (పీపుల్స్ డైరీ) :** కీసర డివిజన్ పరిధిలోని స్నేహ కాలనీలో ఈరోజు డిప్యూటీ కమిషనర్ రామలింగం దోమల నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాకలి కుంట చెరువులో యాంటీ లార్వల్ ఆపరేషన్ టీం నిర్వహిస్తున్న దోమల లార్వా తనిఖీలను పరిశీలించడంతో పాటు, ఇంటింటికీ ఎంటమాలజీ విభాగం సిబ్బంది మందుల పిచికారీ చేస్తున్నారా లేదా అనే అంశాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దోమలను లార్వా దశలోనే నిర్మూలించడం అత్యంత కీలకమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కాలనీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటమాలజిస్టులు భాస్కర్, తిరుపతి రాజు, వార్డ్ ఎంటమాలజీ సూపర్వైజర్లు శ్రీనివాస్‌తో పాటు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో కీసరగుట్ట..

## వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామివారి పల్లకి సేవ-ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ



**మేడ్చల్ కీసర జూలై 6 (పీపుల్స్ డైరీ) :** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, "హర హర మహాదేవ" నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అలంకరించిన పల్లకిలో స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లగా, మార్గమంతా భక్తులు హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి, పూలతో స్వాగతం పలికారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లకి సేవను భక్తిపూర్వకంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ, ఈవో కట్ట సుధాకర్ రెడ్డి పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి ఆశీర్వాదాలు పొందుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం విశేషంగా నిలిచింది.

# గుండ్ల పోచంపల్లిలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, జూలై 6(పీపుల్స్ డైరీ) :** దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, భారతరత్న బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి డివిజన్‌లో ఘనంగా నివాళులర్పించారు. గుండ్ల పోచంపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గరిసెల సురేందర్ ముదిరాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బేరి ఈశ్వర్, ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టికాడి విజయకుమార్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు అమరం సురేష్ రెడ్డి, కావేరి శేఖర్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు దొడ్ల మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. "భూమి దున్నేవాడికే భూమి" అనే నినాదంతో రైతులు, పేదల సంక్షేమం కోసం విశేషంగా పనిచేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనను మరింత బలోపేతం చేస్తూ, బాబూజీ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**భూపాలపల్లి జూలై 06 పీపుల్స్ డైరీ :** బాలలు సమాజ సంపదని బాలలు బడిలో ఉండాలి కానీ పనులలో కాదని, జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, కార్మిక, విద్యా, వైద్య, చైల్డ్ లైన్, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూటషన్స్, ఎన్జీఓ లతో ఆపరేషన్ ముస్కాన్--XII జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన అనాథ, నిరాశ్రయ, భిక్షాటన మరియు ప్రమాద స్థితుల్లో ఉన్న పిల్లలను గుర్తించి రక్షించడం ప్రతి శాఖ యొక్క బాధ్యత అన్నారు. ఆపరేషన్ ముస్కాన్--XII కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేసి, ప్రతి అర్హత కలిగిన బాలబాలికకు రక్షణ, విద్య, పునరావాసం కల్పించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారు లను ఆదేశించారు. బాలలు సమాజ సంపదని వారు పనుల్లో కాకుండా పాఠశాలల్లో ఉండాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డు, మండలంలో బాలల హక్కులపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కేవలం పోలీసు లేదా మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యక్రమం మాత్రమే కాదని, రెవెన్యూ, పోలీసు, విద్య, వైద్య ఆరోగ్య, కార్మిక, పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు. జిల్లాలో బాలల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం, ప్రమాదంలో ఉన్న పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి అవసరమైన సేవలు అందించడం వంటి అంశాల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ శాఖలు అందిస్తున్న సేవలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచాలని, బాలల సమస్యలపై ఎవరైనా 1098 కు సమాచారం అందించిన వెంటనే స్పందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగస్వాములుగా ప్రతి శాఖ అధికారి తన బాధ్యతను గుర్తించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, బాల కార్మికులు, బడికి దూరమైన పిల్లలు, భిక్షాటన చేస్తున్న పిల్లలు, నిరాశ్రయులు, బాల్య వివాహాలకు చిన్నారులను గుర్తించి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్షించిన ప్రతి ఒక్క చిన్నారి చట్టపరమైన రక్షణతో పాటు విద్య, పునరావాసం, కుటుంబ పునరేకీకరణ వంటి చర్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో చేపట్టాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా బాలల హక్కులు, బాల కార్మిక నిషేధం, బాల్య వివాహాల నివారణ, బాలల రక్షణ చట్టాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సహాయ కార్మిక అధికారి వినోద, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు దామోదర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, ముస్కాన్ భూపాలపల్లి, కాటారం సబ్‌డివిజన్ బృందాల సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారనికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.




**భూపాలపల్లి జూలై 06 పీపుల్స్ డైరీ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేం దుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారు లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుండి 112 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా నిబంధనల ప్రకారం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన దరఖాస్తులపై త్వరితగతిన నివేదికలు రూపొందించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జునోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**భూపాలపల్లి జూలై 06 పీపుల్స్ డైరీ :** జంతువుల ద్వారా మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, జునోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జంతువులలో ఉండే వైరస్ వివిధ మార్గాల ద్వారా మనుషుల్లోకి ప్రవేశిస్తాయని, అందువల్ల జంతువుల ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. జంతువుల నుండి మనుషులకు వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జంతువులలో గానీ, మనుషులలో గానీ వ్యాధి లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, క్రమం తప్పక పరీక్షల నిర్వహణ ద్వారా జంతువుల్లో వ్యాధులను త్వరితగతిన గుర్తించి, అవి మనుషులకు వ్యాపించకుండా అడ్డుకోవచ్చనని తెలిపారు. జంతువులు అనారోగ్యంగా ఉన్నట్లు గమనిస్తే తక్షణమే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. జంతువుల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా ఉండాలంటే ముందస్తు జాగ్రత్తలు మరియు అవగాహన మాత్రమే రక్షణ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, డిఆర్ఓ వసంత కుమారి, డిప్యూటి శిక్షణా కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్, జూలై 6(పీపుల్స్ డైరీ) :** ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 79 దరఖాస్తులను కలెక్టర్, లా ఆఫీసర్ చంద్రావతి, డీఆర్ఓ మాలతి కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అందువల్ల ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. అలాగే తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మేడ్చల్ జూలై 06(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 1971--1972 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలో పొందిన అనుభవాలను పంచుకుంటూ, గురువుల మార్గదర్శకత తమ జీవితాల్లో ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మల్లారెడ్డి ని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు సహకరించిన వేముల సీతారాం రెడ్డి,గల్వ పాపారావు ,కొమరవెల్లి బద్రి నారాయణ లకు తమ స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి

- డ్రైనేజీ కోసం తవ్విన రోడ్డు.. ఏడాదిగా నరకయాతన
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు



**మేడ్చల్, జూలై 06 (పీపుల్స్ డైరీ) :** సెంట్రల్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం తవ్విన రహదారిని ఏడాది గడిచినా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలకు, రైల్వే స్టేషన్‌కు, పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రధాన రహదారి ప్రస్తుతం భారీ గుంతలు, బురదతో ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ ఎమ్మార్వో కార్యాలయం, సబ్- రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రభుత్వ గ్రంథాలయం, రైల్వే స్టేషన్‌తో పాటు సమీప గ్రామాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ప్రయాణిస్తున్నారు. అయితే డ్రైనేజీ పనుల కోసం తవ్విన అనంతరం రోడ్డును పునరుద్ధరించకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారుతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు జారి పడుతూ గాయాల పాలవుతుండగా, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలు కూడా తీవ్రంగా ఇబ్బందికరంగా మారాయి. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమవుతోందని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నీళ్లు నింపని చాతగాని ప్రభుత్వం- ఆంధ్రకు నీళ్లు... ఈ ప్రభుత్వానికి ఇసుక దోపిడి



## మంత్రి సీతక్కవి అవగాహన లేని మాటలు

**ఏటూరునాగారం జూలై 6 (పీపుల్స్ డైరీ) :** కాళేశ్వరం బ్యారేజ్ ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, సుందిళ్ల, కన్నెపల్లి ఇతర పంప్‌హౌజ్‌లలో నీటిని ఎందుకు నింపడం లేదని, నీరు నింపలేని చాతగాని ప్రభుత్వమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తన ఇంటి వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాపై ఉన్న కక్ష రైతులపై తీయవద్దని, కన్నెపల్లి వద్ద లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా ఈ ప్రభుత్వం విడిచిపెడుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టు ఈ రాష్ట్రానికి ఒక వరమని అన్నారు. మేడిగడ్డ వద్ద పగుళ్ల వచ్చిన పిల్లర్లకు మరమ్మతులు చేసుకోవాలని నేషనల్ సెఫ్టి అథార్టి కమిటీ ఏడాదిన్నర కిందనే చెప్పిందని, కానీ సీఎం రేవంత్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి సీతక్కకు మ-రమ్మతులు చేసేందుకు కంకర దొరకడం లేదా... సిమెంట్ దొరకడం లేదా అని ఎద్దేవా చేశారు. మరమ్మతులు చేయలేని చాతగాని మీ పాలన వల్ల వరంగల్, కరీంనగర్ రైతులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేవలం బ్యారేంజ్‌లలో నీరు నింపితే ఇసుకను తోడుకునే అవకాశం ఉండదని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం నీరు నింపకుండా ఇసుకను తోడుకుంటుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లోని రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబుకు నీరు అక్రమంగా పంపేందు పావులు కదిపి ఇసుకను తోడుకుంటున్నారని విమర్శించారు. తెలం గాణ రైతులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్‌లు భగీరథ ప్రయత్నం చేసి కాళేశ్వరాన్ని కట్టారని, దేవుడు పేరు పెట్టిన కాళేశ్వరాన్ని కూలేశ్వరమని మంత్రి సీతక్క వెగ్యంగ మాట్లాడడం బాదాకరం అన్నారు. కేటీఆర్ పర్యటను అడుగడుగునా అడ్డుకోవాల్సి అవసరం ఏముందని, కన్నెపల్లి వద్ద నీరు లేకుండా వెల వెలబోయిన గోదావరి దృశ్యాలు బయటపడుతాయని పోలీసులతో నిర్బందించారని తెలిపారు. కానీ అన్ని అడ్డంకులను దాటి బ్యారేజీని కేటీఆర్ సందర్శించి అసలు విషయం రైతులకు, ప్రజలకు వివరించారన్నారు. మంత్రులకు కాళేశ్వరం ప్రాజెక్టులపై ఏబీసీడీలు కూడా తెలియదని, కేవలం ప్రెస్‌మీట్లు పెట్టి చెప్పినంత మాత్రాన సాక్షాలు ఎప్పుడు మారవని తెలిపారు.

## డి సీల్టేషన్‌ను అడ్డుకునేందుకు పాదయాత్ర

సీతమ్మ సాగర్ కింద బ్యాక్ వాటర్‌లో ఇసుక కలిసిపోతుందని తప్పుడు నివేదికలతో చేపట్టిన డి సీల్టేషన్‌ను అడ్డుకొని తీరుతామని, రైతులను కూడగట్టుకొని పాదయాత్ర చేపడుతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు తెలిపారు. ఆ జిల్లాలోని కలెక్టర్ రెండు లక్షల క్యూబిక్ మీటర్లు అనుమతి ఇస్తే ములుగు జిల్లా అధికారులు నాలుగు కోట్లకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. మంత్రి పొంగులేని, సీతక్క మీద డి సీల్టేషన్ పై ఆరోపణలు వచ్చినప్పుడు ఎందుకు శ్వేత పత్రం విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. మంగపేట మండలం కత్తిగూడెం వద్ద 1500ల ఎకరాలకు నీరుఇచ్చే శివగంగా ప్రాజెక్టు నిర్మించకుండా సీతమ్మ సాగర్‌ను తెరపైకి తెచ్చారని, కేవలం ఇసుకను దోచుకునేందుకే తెర పైకి తెచ్చారన్నారు. ఇసుక లారీలను సాయంత్రం 6 గంటల వరకే నడిపించాలని, కానీ రేయిబవళ్లు ఎందుకు నడుపుతున్నారన్నారు. మా ఉద్యమకారుడు రామకృష్ణ ఇసుక లారీల వద్ద దుర్మరణం చెందారని, ఇలాంటి ఘోరాలు ఇంకా ఎన్ని చూడాలని ప్రశ్నించారు. మంత్రి సీతక్క ఎందుకు సాయంత్రం 6 గంటల తర్వాత ఇసుక రవాణా ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో తాటీ కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, వలిబాబా, కాకులమర్రి ప్రదీప్‌రావు, కునూరు అశోక్ గౌడ్, కొమరం ధనలక్ష్మీ, బాడిష నాగ రమేష్, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, ఎండి కుర్బాన్ అలి, తాడురి రఘు, పప్పు వెంకట్ రెడ్డి, శ్రీనివాసచారి, కాళ్ల రామకృష్ణ, గండేపల్లి నర్సయ్య, మూగల రమేష్, యలవర్తి శ్రీనివాసరావు, జాడి భోజరాజు, కుమ్మరి చంద్రబాబు, వావిలాల ముత్తయ్య, పుల్లారావు, ఎర్రంశెట్టి రామకృష్ణ, మండల సంతోష్, మునగాల మహేష్, మునగల నరేష్, భాడిష నవీన్ పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ.టి.డి.ఏ



**ఏటూరునాగారం జులై 6 (పీపుల్స్ డైరీ) :** ఐ టి డి ఏ సమావేశీ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వీకరించి సమస్యలను త్వరీతగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకి ప్రాజెక్ట్ అధికారి శ్రీ.లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (6) దరఖాస్తులు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఽ ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారికి మరియు డిప్యూటి డైరెక్టర్ కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. నుగుర్ గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా నుండి వాడగూడెం గ్రామం నందు భూములకు పట్టాలు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. ఓటాయి తండా గ్రామం కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా నుండి పాస్ బుక్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. అందుగుల మీది గ్రామం వెంకటాపూర్ మండలం ములుగు జిల్లా నుండి బుర్గు పేట గ్రామ పంచాయతి లోమ్మ యొక్క ఏజెన్సి అందుగుల మీది గ్రామమునకు రేషన్ షాపు ఇప్పించుట గూర్చి విన్నపము. బుస్సాపురం గ్రామం గోవిందరావు పేట మండలం నుండి ఏటూర్ నాగారం లో 8వ తరగతి లో అడ్మిషన్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. సర్వాయి గ్రామం కన్నాయిగూడెం మండలం ములుగు జిల్లా నుండి ఐ.టి.డి.ఏ మండలాల పరిది లో ప్రాదమిక ఆరోగ్య కేంద్రం లో పని చేయుటకు అవకాశం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. పేరూరు గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా నుండి నేను దీంఎ ఛీుతీం-అఅస్త్ర పూర్తి చేసి యున్నాను ఐ.టి.డి.ఏ పరిది లో ఉన్నౄాఆజ లో గని-ాూాఆ స్కూల్స్ లో గాని కాలిగా ఉన్న పోస్టు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. ఈ కార్యక్రమం లో ఏ.అనిల్ కుమార్ డిప్యూటి తహసిల్దార్ (ఎస్.డి.సి), కే.వాని డి.ఎమ్ జి.సి.సి., ఎమ్.కొండల రావు జె.డి.ఎమ్, ఏ.కిషోర్ జియాలజిస్ట్, కే.ప్రభాకర్ పేసా -- కో ఆర్డినేటర్, ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ RITI, ఎల్.శంకర్ టి.ఎస్.ఆర్.టి.సి. మేనేజర్ ఏటూర్ నాగారం మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలి

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నేడు పుట్టినరోజు




**అక్కన్నపేట, జులై 6,( పీపుల్స్ డైరీ):** ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నేడు ప్రతి పల్లెలో మండల లో మాదిగ కాలనీలలో మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగర వెయ్యాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చారు. ఎంఆర్పిఎస్ జెండా ప్రతి ఊరూరున ప్రతి మాదిగ కాలనీలో జెండా ఎగరవేయాలని కోరారు. ఆయన మాదిగ జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా మనమందరము ఆయనకు ఇచ్చే గౌరవం ఇదే అని గుర్తు చేశారు.మన జాతికి ఎన్నో సేవలు చేశాడు, ఇంకా కూడా చేస్తాడు మనం అందరం ఆయన వెన్నుదన్నీ ఉండాలని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆశయాలను కొనసాగిద్దాం. ఆయన అడుగుజాడల్లో నడుచుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జి ఎంఆర్పిఎస్ మంద కుమార్ మాదిగ,కాదాస్ థామస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎనగందుల లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ముల సంపత్ అక్కన్నపేట మండలం ఇన్చార్జి ఎమ్మార్పీస్ గడిపే సింగర్,జిల్లా నాయకులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు తందూరిఎల్లయ్య, చెప్పాల బాలయ్య,నందారపు సంపత్,మార్తల్లి రాజశేఖర్,బుచ్చయ్య,శ్రీనివాస్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జూలై 6 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణ పరిధిలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ప్రతి కౌన్సిలర్ ప్రతి పౌరుడు ప్రతి మహిళ అందరు కూడా వారి నివాసం ఉంటున్నటువంటి గృహాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలి తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయంటూ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు దృశ్య కాలుష్యం నివారించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలంటూ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా గృహాలలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్, చందా రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,బొళ్ళ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సి ఎల్ ఆర్ పి లు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు..

# బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**మేడ్చల్ కీసర జూలై 6 (పీపుల్స్ డైరీ) :** భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చిర్యాల్ మల్లన్న ఆలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు ఉచిత హెల్త్ క్యాంప్




**మేడ్చల్ కీసర జూలై 6 (పీపుల్స్ డైరీ) :** డీసీపీ (ట్రాఫిక్--జోన్ 1) రాహుల్ రెడ్డి చొరవతో 'రెటినోవా ఫౌండేషన్' ఆధ్వర్యంలో, శ్రీకార హాస్పిటల్, ఐ ప్లానెట్ ఆప్టిక్స్, పద్మ సాయి డెంటల్, స్కై ఫీట్ ఫిజియోథెరపీ సహకారంతో జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బందికి కంటి, దంత పరీక్షలు, ఫిజియోథెరపీతో పాటు బీపీ, ఈసీజీ, రక్తంలో చక్కెర పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమాన్ని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ ఏసీపీ సుబ్బయ్య పర్యవేక్షించారు. దాదాపు 50 మంది ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకుని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# డబిల్ పూర్ కమాన్ వద్ద ప్రమాదకర గుంతలు

## శాశ్వత మరమ్మతులు చేయాలని ప్రజల డిమాండ్



**మేడ్చల్ జూలై 06 (పీపుల్స్ డైరీ) :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ కమాన్ వద్ద రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలతో గుంతలు మరింత లోతుగా మారడంతో ప్రమాదాల ముప్పు పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటితో గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ రహదారి గుమ్మడిదల వరకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, వాహనాలు ఈ దారిని ఉపయోగిస్తున్నాయి. అయినప్పటికీ రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తాత్కాలిక ప్యాచ్‌వర్క్‌లకు బదులుగా రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించాలని గ్రామస్తులు, వాహనదారులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ప్రమాదాలు జరిగే ముందు అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సహకార వారోత్సవాల్లో ఉత్తమ సహకార సంఘాలకు అవార్డులు

## రైతుల అభ్యున్నతికి సహకార వ్యవస్థ బలోపేతం కావాలి



**మేడ్చల్, జూలై 6(పీపుల్స్ డైరీ):-** సహకార ఉద్యమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతులు, మహిళలు, చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదగడంలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని పలువురు అధికారులు పేర్కొన్నారు. జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల సందర్భంగా వాసుదేవ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీసీయూ ఎండీ, జాయింట్ రిజిస్ట్రార్ కె.వి.ఎన్. అన్నపూర్ణ మాట్లాడుతూ సహకార సంఘాల నియమాలు, చట్టాలు, పారదర్శక నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులకు సహకార సంఘాల ద్వారా అందుతున్న రుణాలు, పొదుపు పథకాలు, ఇతర ఆర్థిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2025--26 సంవత్సరానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన సహకార సంఘాలకు అవార్డులు ప్రదానం చేసి అభినందించారు. ఈ అవార్డులు సహకార సంఘాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించి, సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రోత్సాహకంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్ శ్రీమతి సురేఖ రాణి, జిల్లా సహకార అధికారి జి. శ్రీనివాస్, డిప్యూటీ రిజిస్ట్రార్ టి. వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్.ఎం.వి. ఆనంద్ రావు, వివిధ సహకార సంఘాల చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరుకు వినతి




**మేడ్చల్ కీసర జూలై 6 (పీపుల్స్ డైరీ) :** గోధుమకుంట శివసాయి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను తక్షణమే ప్రారంభించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి, కౌకుట్ల జీవన్ రెడ్డి జోనల్ కమిషనర్ శ్రీమతి రాధికా గుప్తాను మర్యా దపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివసాయి కాలనీలో రహదారుల దుస్థితి, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, అవసరమైన బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు

# పోలీస్ సిబ్బందికి రైన్ కోట్లు అందజేత



**ఏటూరు నాగారం జూలై 6 (పీపుల్స్ డైరీ) :** ప్రస్తుత వర్షాకాలంలో విధులను నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సోమవారం రైన్ కోట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది విధులలో అలసత్వం వహించరాదని,ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్ఐ స్వామి,ములుగు ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఆరవసారి పెరిక సంఘం అధ్యక్షుడిగా ఆకుల లచ్చబాబు ఎన్నిక



**ఏటూరు నాగారం జూలై 6 (పీపుల్స్ డైరీ) :** పురగిరి క్షత్రియ పెరిక ప్రజా సంఘం రామన్నగూడెం పెరిక సంఘ సభ్యుల ఏకాభిప్రాయంతో పెరిక సంఘం అధ్యక్షులు గా ఆకుల లచ్చ బాబుని మండలంలోని రామన్నగూడెంలో అధ్యక్షులు గా ఎన్నుకోగా ఏకధాటిగా ఆరు సంవత్సరములు సంఘ సభ్యులకు అధ్యక్షుడి హోదాలో సంఘమును ఏకతాటిపై నడిపించి సంఘ సభ్యుల అందరితో కలి విడిగా నడచి అందరికి సహకారం సమన్యాయం చేసి సంగ సభ్యుల మన్ననలు పొందారు. సోమవారం రోజున నూతన కమిటీ ఎన్నిక కావడంతో గత కమిటీని మరియు అధ్యక్షులుగా కొనసాగిన శ్రీ ఆకుల లచ్చబాబు ని పెరిక కులస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.


# పల్లె పల్లెనా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సంఘాల తిరుపతి మాదిగ**



**సైదాపూర్ జులై 6 ( పీపుల్స్ డైరీ ) :** ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నేడు ప్రతి పల్లెలో మండల లో మాదిగ కాలనీలలో మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగర వెయ్యాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సంఘాల తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చారు. ఎంఆర్పిఎస్ జెండా ప్రతి ఊరూరున ప్రతి మాదిగ కాలనీలో జెండా ఎగరవేయాలని కోరారు. ఆయన మాదిగ జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా మనమందరము ఆయనకు ఇచ్చే గౌరవం ఇదే అని గుర్తు చేశారు.మన జాతికి ఎన్నో సేవలు చేశాడు, ఇంకా కూడా చేస్తాడు మనం అందరం ఆయన వెన్నుదన్నీ ఉండాలని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆశయాలను కొనసాగిద్దాం. ఆయన అడుగుజాడల్లో నడుచుకుందామని పిలుపునిచ్చారు.

# ఘన నివాళులు



**హుజూరాబాద్, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** డా. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డా. బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి, ముఖ్యంగా సామాజిక న్యాయం, దళితుల అభ్యున్నతి కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# అనుమతులు లేకుండా పుస్తకాల విక్రయాలా?

- సెయింట్ క్లారెట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్
- భారీ ఫీజుల తర్వాత పుస్తకాలు, యూనిఫాంల పేరుతో మరో భారం..

**విద్యాశాఖ తనిఖీలు చేపట్టాలని విజ్ఞప్తి**



**మేడ్చల్, జూలై 6 (పీపుల్స్ డైరీ):** మేడ్చల్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు తదితర విద్యా సామగ్రిని విక్రయిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రుల కథనం ప్రకారం, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ ఫీజులు, వార్షిక ఫీజులను భారీగా వసూలు చేసిన పాఠశాల యాజ మాన్యం, అనంతరం పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అదనపు ఆర్థిక భారం మోపుతోం దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు 20 రోజులు గడిచినా, ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్నట్లు చెబుతున్న ఇలాంటి వ్యవహారాలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తో ందని స్థానికులు అంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో తేలితే సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే గుర్తింపును కూడా రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లు, పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని విద్యాశాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీనియర్ మైనింగ్ సర్దార్‌లకు వెంటనే ఓవర్‌మ్యాన్ గ్రేడ్-బి ప్రమోషన్లు కల్పించాలి

- ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ- మోటపలుకుల రమేష్
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జి ఎం కార్యాలయం ఎదుట ధర్నా, మెమోరాండం



**భూపాలపల్లి : జూలై 06 పీపుల్స్ డైరీ :** సింగరేణిలో రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తూ, ఫ్రంట్‌లైన్ సూపర్వైజర్లుగా విధులు నిర్వహిస్తున్న మైనింగ్ సిబ్బంది సమయానికి రావాల్సిన ఇంక్రిమెంట్లు, ప్రమో షన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం. రమేష్ అన్నారు.కంపెనీ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం సీనియర్ మైనింగ్ సర్దార్‌గా ఐదు సంవత్సరాల సేవ పూర్తి చేసిన ప్రతి ఉద్యోగికి ఓవర్‌మ్యాన్ గ్రేడ్--బి ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ సోమవారం భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి స్థానిక జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఓవర్‌మ్యాన్ పోస్టుల ఖాళీలు లేవనే కారణాన్ని చూపుతూ యాజమాన్యం ప్రమోషన్లు ఇవ్వకుండా, అదే సమయంలో వారితో యాక్టింగ్ ఓవర్‌మ్యాన్ విధులను మాత్రం బలవంతంగా చేయిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో క్యాడర్ స్కీం ఒప్పందంలో జరిగిన లోపాలను సాకుగా చూపుతూ మైనింగ్ సిబ్బందిని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చర్చించి క్యాడర్ స్కీంను సవరించి, అర్హులైన 2016--17 బ్యాచ్ సీనియర్ మైనింగ్ సర్దార్‌లకు వెంటనే ఓవర్‌మ్యాన్ గ్రేడ్--బి ప్రమోషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, జేఎంఈటి సిబ్బంది ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసినప్పటికీ వారికి షార్ట్ ఫైరర్/సర్దార్ ప్రమోషన్లు ఇవ్వక పోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, తోట మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ రామచందర్, మైనింగ్ స్టాఫ్ నాయకులు సికిందర్ సింగ్, బుద్ధారం రాయమల్లు, అఖిల్, రాజ్‌కు మార్, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవిందుల తిరుపతి, జగత్‌రావు, పిట్ సెక్రటరీలు కరీముల్లా, రాజేందర్, అహ్మద్ ఖాన్, పి. శ్రీనివాస్, మహిళా సూపర్వైజర్లు పెద్ద సంఖ్యలో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానేరు ఇసుకను జమ్మికుంట ప్రజలకే అందించాలి

**బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొలకాని రాజు డిమాండ్**



**జమ్మికుంట. జులై 06పీపుల్స్ డైరీ :** జమ్మికుంట కి తలమానికంగా ఉన్నటువంటి మానేరు ఇసుకను స్థానిక ప్రజలకు మరియు ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి ఇళ్లకు ఇసుకను సులభంగా, తక్కువ ధరకు అందించాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు, ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇసుక కొరతను సృష్టించి స్థానిక ఎమ్మెల్యే, మరియు కాంగ్రెస్ ప్రభుత్వం మానేరు నుంచి హైదరాబాద్ తో పాటు ఇతర పట్టణాలకు ఇసుకను అక్రమంగా లారీల్లో తరలించి కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని విమర్శించారు, ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ళకు ఇసుకను బ్లాక్ మార్కెట్లో 8000 వేల రూపాయల వరకు ఇస్తూ, పేద ప్రజల నుంచి దాదాపు ఐదు వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారని, ఒక ఇళ్లు నిర్మాణానికి ఇరువై ట్రిప్పులు ఇసుక అవసరమైతే ఐదు వేల చొప్పున దాదాపు లక్ష రూపాయలు కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకుంటున్నారని ఎద్దేవా చేసారు, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని జమ్మికుంట ప్రజలకు గతంలో లాగా వెయ్యి రూపాయల లోపు ఇసుకను అందివ్వాలని డిమాండ్ చేశారు, లేనట్లయితే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇసుక మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిబంధనలకు కట్టుబడి ఉన్నా...

- గ్రామపంచాయతీ నిబంధనలకు కట్టుబడి ఉన్నా అయినా నా షాప్ పై దౌర్జన్యం చేశారు. - హోటల్ యజమానిపై అర్ధరాత్రి దాడి



**కమలాపూర్, జూలై 06( పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల పరిధిలోని ఓ హోటల్ యజమానిపై గ్రామ సర్పంచ్ , అనుచరులు, గ్రామ సిబ్బంది కలిసి అర్ధరాత్రి వేళ షాపు యజమానిపై దౌర్జన్యానికి తెగబడ్డారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఘటన వివరాల్లోకి వెళ్తే కమలాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల రవీందర్ వ్యవసాయం చేసుకుంటూ, జీవనోపాధి కోసం ఒక బెల్ట్ షాపు (మద్యం దుకాణం) నడుపుతున్నాడు. అయితే, మే 15, 2026 నాడు కమలాపూర్ గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం, గ్రామ సర్పంచ్ ఊరిలో బెల్ట్ షాపులు నడపడానికి వీల్లేదని ఆదేశించారు. ఆ ఆదేశాల ప్రకారం రవీందర్ తన బెల్ట్ షాపును పూర్తిగా మూసివేసినట్లు తెలిపాడు. ఆ తర్వాత సర్పంచ్ తనిఖీ చేయగా షాపులో రెండు మద్యం సీసాలు మాత్రమే లభించాయి. ఒకవేళ మళ్లీ మద్యం అమ్మితే రూ.10,000/- జరిమానా విధిస్తామని పాలకవర్గం హెచ్చరించగా, బాధితుడు అందుకు అంగీకరించాడు.

**"అర్ధరాత్రి ఇల్లు చొరబడి దాడి, లూటీ**

బెల్ట్ షాపు బంద్ చేసినప్పటికీ, జూన్ 02, 2026 రాత్రి సుమారు 10:15 గంటల సమయంలో రవీందర్ ఇంట్లో నిద్రిస్తున్న వేళ ఒక్కసారిగా అరాచకం మొదలైంది. గ్రామ సిబ్బందితో పాటు దాదాపు 15 మంది వ్యక్తులు రవీందర్ ఇంటి తలుపులు తట్టి, "నువ్వు ఇంకా బెల్ట్ షాపు నడుపుతున్నావు" అంటూ తలుపులు తీయించారు. బాధితుడు తలుపు తీయడమే ఆలస్యం... కింది వ్యక్తులు గుంపుగా ఇంట్లోకి చొరబడ్డారు, ఇంట్లోకి చొరబడిన వీరు, రవీందర్ ఇంట్లోని సుమారు రూ. 20,000/- విలువైన సామాగ్రిని, ఫర్నిచర్‌ను, మనవరాలి ఫంక్షన్ కోసం తెచ్చి పెట్టుకున్న పది బీరు సీసాలు, పది క్వార్టర్లను పూర్తిగా ధ్వంసం చేశారు.

**కొన్ని విలువైన వస్తువులు మాయం**

అంతటితో ఆగకుండా, ఇంట్లోని గల్లాపెట్టెను తెరిచి అందులో ఉంచిన తులం ముప్పావు బరువు గల బంగారు చైన్ పోయిందని బాధితుడు ఆరోపించాడు. ఈ దృశ్యాలు తన ఇంట్లోని సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయని బాధితుడు తెలిపాడు. తాను మద్యం అమ్మడం లేదని ఎంత బ్రతిమిలాడినా వినకుండా బూతులు తిడుతూ, "ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో, మాకు ఏం భయం లేదు" అంటూ బెదిరించారని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రాణభయంతో పోలీస్ స్టేషన్ ఆశ్రయించినా దక్కని న్యాయం.ఈ దాడి , దొంగతనంపై జూన్ 04, 2026 నాడు బాధితుడు ఎడ్ల రవీందర్ కమలాపూర్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. అయినా కూడా ఇంతవరకు నిందితులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని, తనకు జరిగిన ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయించలేదని బాధితుడు ఆరోపిస్తున్నాడు. నిందితుల వల్ల తనకు, తన కుటుంబానికి ప్రాణభయం ఉందని, ఉన్నతాధికారులు ఎసిపి, డిసిపిలు తక్షణమే స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# శ్రీరాములపేట సగర సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఉపాధ్యాయుల చేయూత

**వీణవంక జులై 06( పీపుల్స్ డైరీ) :** శ్రీరాములపేట సగర సంఘం అభివృద్ధికి ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన సగర (ఉప్పర) కులస్తులు ఇటీవల గ్రామంలో కమ్యునిటీ హాల్ నిర్మించుకునేందుకు కొంత భూమిని కొనుగోలు చేశారు. ఆ స్థలం కొనుగోలు కోసం, సగరుల అభివృద్ధికి తమ వంతు సహాయంగా గ్రామానికి చెందిన విద్యావంతులు, ఉపాధ్యాయులైన సగర కులానికి చెందిన దేవునూరి కుమారస్వామి సగర, దేవునూరి రఘు సగర, కుర్మిండ్ల సారయ్య సగర మగ్గురు కలిసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందుబాటులో ఉన్న సగర కమిటీ, సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సగర సంఘం కమిటీ సభ్యులు దేవునూరి రాజేందర్ సగర, కుర్మిండ్ల మల్లయ్య సగర మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమ కోరికను మన్నించి సంఘం అభివృద్ధికి వారి సహకారానికి అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు, మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్, కుర్మిండ్ల తిరుపతయ్య సగర, సాంబయ్య, జనార్ధన్, ప్రభాకర్, శ్రీనివాస్, అశోక్, రాజుకుమార్ తదితర సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ముహూర్తం ఖరారు!

- త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు
- కొనసాగుతున్న ట్రయల్‌రన్
- రైల్వేలో కొత్త విప్లవం
- పట్టలెక్కేందుకు సిద్ధమవుతున్న ప్రాజెక్ట్

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : దేశంలో తొలి హైడ్రోజన్ రైలు పట్టాలెక్కనుంది. ఇందుకు ముహూర్తం ఖరారైంది. రూట్ సైతం అధికారులు ఫిక్స్ చేసారు. ప్రధాని మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. ఇప్పటి వరకు డీజిల్, విద్యుత్ రైళ్లు నడుస్తుండగా.. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలు అందుబాటులోకి రాబోతోంది. జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడవనుంది. ఈ రైలుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ రైలు ప్రారంభం అయిన తరువాత దశల వారీగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే వందేభారత్, వందేభారత్ స్లీపర్, అమృత్ భారత్ రైళ్లకు ఆదరణ పెరుగుతోంది. రెండో వందేభారత్ స్లీపర్ ను ముంబాయి నుంచి బెంగళూరు మధ్య నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధం అయింది. ఇక.. ఇప్పుడు తొలి హైడ్రోజన్ రైలును జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడవనుంది. ఈ నెల 17న ఈ రైలును ప్రారంభించే ఆలోచన చేస్తున్నారు. కాగా, 75 కిలోమీటర్ల ప్రారంభ వేగంతో నడుస్తుంది. రీసెర్చ్, డిజైన్, స్టాండర్డ్ సంస్థ తొలి హైడ్రోజన్ శక్తితో నడిచే రైలు డిజైన్‌ను రూపొందించింది. ఈ రైలు గరిష్ఠంగా గంటకు 110 నుంచి 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ఇన్నోవేషన్ కింద హైడ్రోజన్ పవర్‌తో నడిచే 35 రైళ్లను నడపాలని రైల్వే భావిస్తోంది. ప్రతి రైలుకు దాదాపు 80 కోట్లు ఖర్చు అవుతోంది.

కాగా, గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం అదనంగా 70కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది. హెరిటేజ్, హిల్‌స్టేషన్స్ రూట్స్‌లో ఈ రైళ్లను నడపేందుకు ప్రణాళికలు రచిస్తోంది. చెన్నైలో తయా రు చేస్తున్న రైలును జీంద్‌కు తీసుకువచ్చాక ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే ఈ నెల 17న ఈ రైలు పట్టాలెక్కనుంది. ఈ రైలులో సుమారుగా 27 హైడ్రోజన్ సిలిండర్లను అమర్చారు. రైలులో ముందస్తు చర్యల్లో భాగంగా ఫైర్ డిటెక్టర్లను కూడా అమర్చారు. వీటిని క్రమం తప్పకుండా తనిఖీ చేసి, శుభ్రం చేస్తారు. ఈ రైలు ప్రారంభం ద్వారా భారతీయ రైల్వేలో మరో కొత్త శకం ప్రారంభమైనట్లేనని భావిస్తున్నారు.






# జైలు నుంచి ఖైదీ పరార్

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, జైలు వర్గాల వివరాల ప్రకారం.. అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన 22 ఏళ్ల కిశోర్ కుమార్ అనే యువకుడు గత 25 రోజుల క్రితం ఒక పోక్సో కేసులో అరెస్ట్ అయ్యాడు. అప్పటి నుంచి మహబూబ్ నగర్ జిల్లా జైలులోనే రిమాండ్ ఖైదీగా ఉంటూ.. జైలు ప్రాంగణంలోని క్యాంటీన్ విభాగంలో పని చేస్తున్నాడు. కాగా సోమవారం తెల్లవారుజామున నిందితుడు కిశోర్ కుమార్ తాను ఉంటున్న బ్యారెక్ నుంచి బయటకు వచ్చి, అక్కడి సిబ్బందితో బాత్రూమ్‌కి వెళ్తున్నానని నమ్మబలికాడు. ఆ తర్వాత ముందుగా వేసుకున్న వ్యూహం ప్రకారం ఎవరికీ అనుమానం రాకుండా నాలుగు టవల్స్‌ను ఒకదానికొకటి గట్టిగా ముడి వేసుకున్నాడు. ఆ టవల్స్ సహాయంతో జైలు ఎత్తైన రక్షణ గోడపై ఒక కొక్కెం లాగా తగిలించి, దాని ఆధారంగా గోడపైకి ఎక్కి అవతలి వైపు దూకి క్షణాల వ్యవధిలో పరారయ్యాడు.

పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో కిశోర్ కుమార్ జైలు నుంచి పారిపోవడానికి గల కారణాలు తెలుసుకుని ఆశ్చర్యపోయారు. కిశోర్ కుమార్ ప్రేమిస్తున్న ఒక యువతి ప్రస్తుతం వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ సఖి ఆశ్రయ కేంద్రంలో రక్షణలో ఉంది. జైల్లో ఉన్నప్పటి నుంచి ఎలాగైనా ఆమెను ఒకసారి కలవాలని కిశోర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం సమయం చూసుకుని ఈ సాహసానికి ఒడిగట్టాడు. జైలు అధికారుల ఫిర్యాదు మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి కేసు నమోదు చేశారు. పారిపోయిన రిమాండ్ ఖైదీ కిశోర్ కుమార్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు.



# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**కుళ్లిన అనాథ మహిళ మృతదేహానికి గౌతమ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ అంత్యక్రియలు**

**దమ్మపేట, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జమేదారు బంజర పరిసర అటవీ ప్రాంతంలో ఈ నెల 1వ తేదీన మృతి చెందిన గుర్తుతెలియని అనాథ మహిళ మృతదేహానికి గౌతమ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సోమవారం మానవత్వాన్ని చాటుతూ అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం బంధువుల కోసం మూడు రోజులపాటు వేచి చూసినా ఎవరూ రాకపోవడంతో, మృతదేహాన్ని అనాథగా గుర్తించిన పోలీసులు గౌతమ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించారు.

పోలీసులు, మందలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో సంస్థ సభ్యులు అన్ని మతాచారాలను గౌరవిస్తూ మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహానికి కూడా చివరి వీడ్కోలు పలికి మానవత్వానికి నిజమైన అర్థం చూపించారు.

**సేవే లక్ష్యంగా సంస్థ ముందడుగు**

ఎవరూ లేని అనాథలకు చివరి సంస్కారాలు నిర్వహించడం కూడా ఒక గొప్ప సామాజిక సేవ అని గౌతమ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ మరోసారి నిరూపించింది. సమాజం విస్మరించిన అనాథ మృతదేహానికి గౌరవప్రదంగా అంతిమ వీడ్కోలు పలికి సభ్యులు పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాలడుగుల అబ్బులు, షేక్ అజీమ్, రొయ్యల కుమార్, జేసీబీ సోము తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేటలో కోతుల బీభత్సం



- ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్న కోతుల మందలు
- ఇళ్లపై దాడులు.. గ్రామస్తుల ఆందోళన
- చిన్నారుల్లో భయం..

**దమ్మపేట, జూలై 06 (పీపుల్స్ డైరీ) :** దమ్మపేట పట్టణంలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. పెద్ద సంఖ్యలో సంచరిస్తున్న కోతుల మందలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇళ్ల బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. కోతులు ఇళ్ల కప్పులపైకి ఎక్కి పెంకులు, రేకులు కదిలిస్తూ పెద్ద శబ్దాలు చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల ముందు ఆరబెట్టిన బట్టలు, పండ్లు, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, ఇంటి పరిసరాల్లోకి చొరబడటం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

**చిన్నారుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన**

పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, ఇంటి ముందు ఆడుకునే పిల్లలు కోతుల కారణంగా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు దాడి చేస్తాయోననే భయంతో పిల్లలను ఒంటరిగా బయటకు పంపేందుకు తల్లిదండ్రులు వెనుకాడుతున్నారు.



**అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి**

కోతుల సమస్యపై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి, కోతులను పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే గ్రామపంచాయతీ అధికారులు కూడా ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్**


ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ముప్పుగా మారిన కోతుల బెడదను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా, అటవీ శాఖ--గ్రామపంచాయతీ సమన్వయంతో శాశ్వత పరిష్కారం చూపాలని దమ్మపేట ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఆ నగరాల్లో అత్యధిక ధనవంతులు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. అలాగే ఫార్మసీ రంగంలోనూ హైదరాబాద్ దేశంలోనే కీలక పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్ మరో ఘనత సాధించింది.

దేశంలోనే మిడిల్ క్లాస్ కు హైదరాబాద్ నంబర్ 1 గా నిలిచింది. ప్రైస్ అండ్ టాటా సన్స్ నివేదికలో ఈ కీలక వివరాలు వెల్లడయ్యాయి. సగటు కుటుంబ ఆదాయంలో బెంగళూరు, చండీగఢ్, దిల్లీ టాప్ స్థానాల్లో ఉన్నాయి. ఇక ధనవంతుల కేంద్రాలుగా దిల్లీ, ముంబై, పుణె కొనసాగుతున్నాయి. ఈ నివేదికలో మిడిల్ క్లాస్ జనాభా అత్యధికంగా ఉన్న నగరం హైదరాబాద్ అని స్పష్టం అయింది. దేశంలోని టాప్ 100 నగరాలే దేశ ఆదాయం, వినియోగంలో మూడో వంతుకుపైగా వాటా కలిగి ఉన్నాయని ఈ రిపోర్టు వెల్లడించింది. దిల్లీ ఎన్ సీఆర్ అతిపెద్ద వినియోగ కేంద్రంగా ఉండగా.. టాప్ నగరాల్లో కటిక పేదరికం దాదాపు కనుమరుగవుతోందని నివేదిక స్పష్టం చేసింది. చండీఘడ్, తిరువనంతపురం, వడోదరా నగరాలు కుటుంబ ఖర్చుల్లో టాప్ ప్లేస్ లో నిలిచాయి. ఇక దేశంలోనే అతిపెద్ద వినియోగ మార్కెట్ గా సూరత్ నగరం నిలిచింది. సూరత్ లో సగటు గృహ వినియోగ ఖర్చు ఏకంగా మెట్రో సిటీలను మించి ఉంది. ఇక ఈ రిపోర్ట్ ప్రకారం భారత్ లో అర్బన్ మిడిల్ క్లాస్ వేగంగా విస్తరిస్తోంది. 2030–31 నాటికి మొత్తం ఆదాయంలో మధ్య తరగతి వాటా గణనీయంగా పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



# రైతు సమయస్ఫూర్తి...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఏమి చేయాలో అర్థం కాక నిశ్చేష్టులయ్యారు. సింహం చాలా దగ్గరగా ఉండటంతో పరిస్థితి అత్యంత ఉత్కంఠగా మారింది.

అయితే ఆశ్చర్యకరంగా, యువకుడు భయానికి లోనుకాకుండా సింహానికి ఎదురుగా ప్రశాంతంగా స్పందించాడు. అతడు సింహాన్ని భయపెట్టకుండా మెల్లగా నిమరడం ప్రారంభించినట్లు వీడియోలో కనిపిస్తోంది. ఈ అనూహ్య చర్యతో కొద్దిసేపటికే సింహం శాంతించి అక్కడి నుంచి వెనక్కి తగ్గినట్లు సమాచారం. అనంతరం గ్రామస్తులు కేకలు వేయడంతో సింహం అడవిలోకి తిరిగి వెళ్లిపోయింది. దాడిలో యువకుడు గాయపడగా, వెంటనే అతడిని పలిటానా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదం నుంచి బయటపడ్డాడని సమాచారం. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. సింహం జనావాస ప్రాంతానికి ఎలా చేరుకుందనే విషయంపై విచారణ కొనసాగుతోంది. గ్రామ పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని, వన్యప్రాణులు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

ఈ ఘటన మానవ--వన్యప్రాణుల మధ్య పెరుగుతున్న సంఘర్షణను మరోసారి హైలైట్ చేస్తోంది. నిపుణులు ఇలాంటి పరిస్థితుల్లో జంతువులను ఎదుర్కోవడానికి ప్రయత్నించకుండా సురక్షిత దూరం పాటించడమే మంచిదని హెచ్చరిస్తున్నారు.



# బీరన్న స్వామి దేవస్థాన కమిటీ ఎన్నిక

- అధ్యక్షునిగా కోరే సదానందం
- ప్రధాన కార్యదర్శిగా కోరే నాగరాజు ఎన్నిక

**వరంగల్ జూలై 6 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ శ్రీ బీరన్న స్వామి దేవస్థానం లో సోమవారం రోజున నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోరే సదానందం, ఉపాధ్యక్షులు గొట్టే సదానందం, ప్రధాన కార్యదర్శి కోరే నాగరాజు, సహాయ కార్యదర్శి వాసూరి శ్రీనివాస్, కోశాధికారి నరిగే లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు కంకల మల్లేశం, కోరేకుమారస్వామి, బండారి రాజేశ్వర్, మండల కొమురెల్లి, ఆర్గనైజర్లు నంద నవీన్, కోరే రమేష్, ఏరా భార్గవ్, కార్యవర్గ సభ్యులు కంచ తిరుపతి కంకల శంకర్ ఎమ్మ వేణు అన్న శ్రీనివాస్ గొట్టే మల్లేశం మురికి చిన్న రవి కంచె మెట్టయ్య కొమ్ము రాజు తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు సదానందం ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కుల బాంధవులు మాపై నమ్మకంతో ఈ పదవిని మాకు ఇచ్చినందుకు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, కుల పెద్దలకు కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.







# కాంగ్రెస్ మండల అధ్యక్ష పీఠం అనిల్ కేనా..?

## అనిల్ పేరు దాదాపు ఖరారు అయినట్లు విశ్వసనీయ సమాచారం



**చిట్యాల, జూలై 6(పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్ష పదవిలో మార్పు ఉంటుందని మండల కేంద్రానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన ఒక యువ నాయకునికి మండల అధ్యక్ష పదవి వరించనున్నట్లు మండల ప్రజలు రాజకీయ శ్రేణులు భావిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గత కొంతకాలం గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు గ్రూపు విభేదాలు వర్గ రాజకీయాలు ఉండడంతో పార్టీ కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మండల నాయకత్వం విఫలమైందనే ఆరోపణలు వినిపిస్తున్న తరుణంలో స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనేకసార్లు అసహనానికి గురైనట్లు సమాచారం కాగా ఈ నేపథ్యంలో రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పార్టీల హై కమాండ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడి పదవి మార్పు తప్పక ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్త మండల అధ్యక్షుడు పదవి కోసం హై కమాండ్ పేర్ల పరిశీలన జరపగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ యువ నాయకుడు ప్రజలకు సాధారణ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ గత 25 ఏండ్లుగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్నకు వెన్నంటి ఉంటూ నమ్మకమైన నాయకునిగా పేరు ప్రఖ్యాతులు పొందిన దబ్బేట అనిల్‌కు మండల అధ్యక్ష పదవి ఇస్తే నియోజకవర్గంలో దళిత సామాజిక వర్గానికి పెద్దపీట వేసినట్లు అవుతుందనే భావనతో వివాద రహితుడుగా ఉన్న అనిల్ కు మండల అధ్యక్ష పదవిని అప్పగించే ఆలోచనలో ఎమ్మెల్యే సత్తన్న అధిష్టానం ఉన్నట్లు సమాచారం. దాదాపు దబ్బేట అనిల్ పేరే మండల అధ్యక్ష పదవికి ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతుంది. మంచి మనసున్న యువ నాయకుడు అనిల్ కు మండల పార్టీ పగ్గాలు అప్పజెప్పినట్లయితే మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి పార్టీ క్యాడర్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికి అవకాశం ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు భావిస్తున్నారు. వారం రోజుల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీతో చర్చించి ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు అధికారికంగా నూతన మండల అధ్యక్షుడిగా దబ్బేట అనిల్ పేరును ప్రకటించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

**మట్టెవాడ, జూలై 06 (పీపుల్స్ డైరీ):** భారతదేశ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని 'బాబుజీ' బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం దేశాయిపేటలోని బాబు జగ్జీవన్ రామ్ జంక్షన్ లో తెలంగాణ దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకేందర్ ఆధ్వర్యంలో ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బీహార్‌లోని ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రామ్, జీవితాంతం సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత కోసం పోరాడారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన ఆయన, భారత ప్రభుత్వంలో అత్యధిక కాలం 31 ఏళ్లకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా పనిచేసిన రికార్డు సృష్టించారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా పని చేసిన ఆయన బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అఖిల భారత డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ను స్థాపించి అణగారిన ప్రజల గొంతుకగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణ ప్రసన్న, సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్, దేశాయిపేట పేదలు దౌడు విజయరావు, ఎం.కె.బాబు, జే.సీ.కోర్నెల్, మంద వరప్రసాద్, జన్ను ప్రసాద్, డాక్టర్ గణిపాక క్రాంతి, దౌడు ఏసన్న, వేల్పుల దయాకర్, కాంగ్రెస్ నాయకులు జన్ను నూతన్ బాబు, సామల భాస్కర్, పోగుల రాము తదితరులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 9

## డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి




**నల్లబెల్లి, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** భారత జాతీయవాదానికి మార్గదర్శకుడు, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలను మండల బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ... "ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు" అని నినదించి, దేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. కాశ్మీర్ భారత్‌లో సంపూర్ణంగా విలీనం కావడానికి ఆయనే అసలైన దార్శనికుడని, ఆయన ఆశయాలు నేటికీ దేశభక్తులకు దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సింగిరెడ్డి యాదగిరి, మురికి మనోహర్, కొండ్లె రమేష్, వల్లే పర్వతాలు, ధర్మారం క్రాంతికుమార్, ఈర్ల రవి, కొనకటి మధుకర్ తదితరులు పాల్గొన్నారు. 8

## బాధిత కుటుంబానికి అండగా 'అంబేద్కర్ సేవా సమితి'



**నల్లబెల్లి, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** గత కొద్ది రోజుల క్రితం మరణించిన జన్ను స్వరూప నిరుపేద కుటుంబానికి 'అన్బేద్కర్ సేవా సమితి' అండగా నిలిచింది. సమితి ఆధ్వ ర్యంలో బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో 50 కేజీల బియ్యా న్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కనకం ప్రణీత్, సభ్యులు కనకం అనిల్, నాగెల్లి సుమన్, కనకం మహేష్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.





# నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి!

## రెవెన్యూ అధికారుల పనితీరుపై బల్దియా కమిషనర్ వెంకన్న సమీక్ష

**మట్టెవాడ, జూలై 06 (పీపుల్స్ డైరీ):** నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా తప్పనిసరిగా సాధించాలని జిడబ్లుఎంసి కమిషనర్ టి.వెంకన్న అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పన్ను వసూళ్ల పురోగతిపై సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సర్కిళ్ల వారీగా పన్ను వసూళ్ల స్థితిగతులు, ముందస్తు పన్ను చెల్లింపుపై ఐదు శాతం రాయితీ పథకం అమలు, రెవెన్యూ అధికారుల పనితీరును సమీక్షించిన కమిషనర్, ఆశించిన స్థాయిలో పురోగతి నమోదు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వసూళ్ల మందగించడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో కాశీబుగ్గ ఉప కలెక్టర్ ప్రసన్నరాణి ముందస్తు పన్ను చెల్లింపు పథకం కింద ఇప్పటివరకు సాధించిన వసూళ్ల గురించి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ ప్రతి నెల తొలి వారంలో పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు. నగరంలోని ప్రతి ఆస్తికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని, ఒక్క ఆస్తి కూడా పన్ను పరిధికి వెలుపల ఉండకూడదని స్పష్టం చేశారు. పన్ను పరిధిలో లేని ప్రతి ఆస్తిని గుర్తించి వెంటనే నమోదు చేయడంతో పాటు, అవసరమైన చోట పన్ను నిర్ధారణను సవరించాలని ఆదేశించారు. త్వరలో నగరవ్యాప్తంగా భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారంగా త్రి డి సర్వే చేపట్టనున్నందున, ఆ సర్వేకు ముందే అన్ని ఆస్తుల వివరాలు, పన్ను నిర్ధారణలు పూర్తిస్థాయిలో సక్రమంగా నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆస్తుల యాజమాన్య మార్పిడికి సంబంధించిన దరఖాస్తులను పక్షం రోజులలోపు పరిష్కరించాలని, ఆస్తి పన్నులకు సంబంధించిన అంశాల్లో ఉద్యోగులపై ఫిర్యాదులు వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రెవెన్యూ అధికారి, బిల్లు వసూలుదారు తమ పరిధిలోని నివాస, వాణిజ్య భవనాలు, పన్ను నిర్ధారణలు, కొత్తగా నమోదు చేయాల్సిన ఆస్తుల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను వసూళ్లపైనా ప్రత్యేక దృష్టి సారించి, నగర ఆదాయం పెరిగేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. పన్ను వసూళ్లు, పన్ను నిర్ధారణలు, దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ వెంకన్న హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, పన్నుల అధికారి రామకృష్ణ, కాశీబుగ్గ ఉప కలెక్టర్ ప్రసన్నరాణి, సమ్మయ్య, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్లు వసూలు దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు!

## బల్దియా కమిషనర్ టి.వెంకన్న

**మట్టెవాడ, జూలై 06 (పీపుల్స్ డైరీ):** ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందచేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందచేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ 42, ఇంజనీరింగ్ 21, రెవెన్యూ 15, హెల్త్ అండ్ శానిటేషన్ 04, నీటి సరఫరా 02, హార్టికల్చర్ 01 మొత్తం కలిపి 85 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ రాజ్ కుమార్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిపి రవీందర్ రాడేకర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్న రాణి, సమ్మయ్య, సెక్రెటరీ అనిల్ బాబు, హెచ్ఓ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



# ప్రైవేట్ అక్రమ ఫీజు దోపిడీపై రణం..!

## అమరవీరుల స్థూపం వద్ద ధర్నా - వందలాదిగా తరలిన పేరెంట్స్

**నర్సంపేట, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా గల ప్రైవేట్ పాఠశాలలో అనియంత్రిత ఫీజుల తగ్గింపు లక్ష్యంగా పేరెంట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో భారీ ధర్నాను అమరవీరుల స్థూపం దగ్గర చేపట్టారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్న అధిక ఫీజులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇష్టారీతిన ప్రైవేట్ స్కూళ్ళ యాజమాన్యాలు పెంచుతున్న ఫీజు లను సవరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ, ఆర్టీఏ నిబంధనలు పాటించాలన్నారు. పుస్తకాల పేరుతో జరుగుతున్న దోపిడీకి అడ్డుకట్ట వేయాలన్నారు. పాఠశాల పరిసరాలు, బస్సుల్లో విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు హాజరై విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

### ఉన్నతాధికారుల హామీ...

ధర్నా సంగతి తెలుసుకున్న ఏసీపీ, ఆర్డీవో పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులను కార్యాలయానికి పిలిపించారు. అనంతరం పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు ధర్నా చేపట్టడానికి గల కారణాలను అధికారులకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎసిపి రవీందర్ రెడ్డి ఆర్డీవో తో మాట్లాడారు. స్కూళ్ళ యాజమాన్యాలతో మాట్లాడి చర్చలకు తేదీ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ధర్నాకు సంఘీభావం తెలియచేసిన నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్స్ బీరం భరతరెడ్డి, హన్మకొండ శ్రీధర్ కి, విద్యార్థి సంఘాలకు, ప్రజా సంఘాలకు, యూత్ క్లబ్ లకు పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు.




# ప్రభుత్వం గుర్తించిన బ్యాంకుల్లోనే రుణాలు తీసుకోవాలి : సీఈఓ



**గోవిందరావుపేట, జూలై 6(పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం గుర్తించిన బ్యాంకుల్లోనే రైతులు రుణాలు తీసుకోవాలని గోవిందరావుపేట సహకార సంఘం సీఈఓ తిరుపతి అన్నారు, సహకార పరపతి సంఘం వారోత్సవాల్లో భాగంగా కార్యాలయంలో జరిగిన సహకార వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమానికి తాత్కాలిక అధ్యక్షులుగా పొన్నాల ఎల్లారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకుండా రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగి వాళ్లు సాధించాలని అంతేకాకుండా అనారోగ్యాల గురి కాకుండా కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుధాకర్



**ఏన్కూరు, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మారావుపేటకు చెందిన ఏర్పుల సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య నుంచి సోమవారం ఉత్తర్వులు అందాయి. ఆయన ఆరికాయలపాడు పశువైద్యశాలలో సహాయకుడిగా పనిచేస్తున్నారు. పశు వైద్యంలో ఇరవై ఏళ్లుగా విశిష్ట సేవలందించడంతోపాటు సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ అనేక అవార్డులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా పోరాడతానని అన్నారు.

# పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

## ఇందిరాపార్క్ మహాధర్నాకు బయలుదేరిన వరంగల్ జిల్లా సిపిఐ కార్యకర్తలు


**మట్టెవాడ, జూలై 06 (పీపుల్స్ డైరీ):** పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని సోమవారం ఇందిరా పార్క్ వద్దం జరుగు మహాధర్నాకు వరంగల్ నుండి సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషామియా మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అవుతున్నా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు, ఇండ్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బాషామియా డిమాండ్ చేశారు. గత పది



సంవత్సరాలుగా పేదలకు పంచడానికి కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లను త్వరగా పేద ప్రజలకు పెంచాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు పంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు, ఎండి.అక్బర్ పాషా, రాచర్ల రాజేందర్, సుంకరి భవాని, బాశెట్టి ఉమా మనోహర్, దూమాల పద్మ, తస్లీం, రజిని, కరుణాకర్, ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

### మక్కల కొనుగోలులో జరిగిన

# అవినీతిపై విచారణ జరిపించాలి



**చిట్యాల, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండలంలో అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మక్కల కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమణా రెడ్డి మరియు చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సొంతంగా హమాలీ రవాణా తదితర ఖర్చులు భరించినప్పటికీ గోదాంలలో స్థలం లేదని చెప్పి ఒక చోటు నుంచి మరో చోటుకు తిప్పి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతులకు చెల్లించాల్సిన బిల్లుల్లో అక్రమంగా కోతలు విధించి ఒక్కో రైతుకు సుమారు రూ.10 వేల వరకు నష్టం కలిగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులకు రావాల్సిన మొత్తాన్ని పూర్తి స్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూరియా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ విధానం వల్ల సెల్‌ఫోన్ వినియోగం తెలియని సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి గతంలో అమలులో ఉన్న సులభమైన విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతుల హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి ఏరుకొండ రాజేందర్ పిట్ట సురేష్ బాబు బందెల నరేష్ సదయ్య సాదుల మల్లయ్య తౌటం నవీన్ ప్రశాంత్ రెడ్డి వేముల శ్రీనివాస్ గౌడ్ మొలుగూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోల్ మైన్స్ ఆఫీసర్స్ ధర్నాకు సంపూర్ణ మద్దతు

**చిట్యాల, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బొగ్గు గనుల వేలం విధానానికి వ్యతిరేకంగా అలాగే సింగరేణి ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేపట్టిన ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ మరియు తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బీసీఎస్సీ జేఏసీ జిల్లా కన్వీనర్ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి అధికారులు ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని పేర్కొన్నారు. వెంటనే జీతాల ఎక్స్‌గ్రేషియా పెంపును అమలు చేయాలని జీతంలో భాగమైన పీఆర్‌పీని పెంచి చెల్లించాలని పారదర్శకమైన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ అని అలాంటి సంస్థలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని ప్రజాస్వామ్య శక్తులు కార్మిక సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ జిల్లా కో కన్వీనర్ జోగుల సమ్మయ్య కొత్తూరి రవీందర్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా నాయకులు శిలపాక హరీష్ మేకల ఓంకార్ రేణుకుంట్ల మహేష్ పక్కల రాజేందర్ పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనకై కృషిచేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్



**చిట్యాల, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో సోమవారం భారతదేశ తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రానికి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, లు విచ్చేసి మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అప్పటి మాజీ తొలి ఉప ప్రధానిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మన హక్కులను రిజర్వేషన్లను కాపాడడమే కాకుండా దేశానికి అనేక సేవలందించారని అన్నారు. అంటరానితనం కుల వ్యవస్థ రూపుమాపటం ఎంతో కృషి చేశాడని తెలిపారు. ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు రక్షణ మంత్రిగా సామాజిక సమానత్వం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. స్వాతంత్ర్య పరిపాలన సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మహాయోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఆ మహనీయులు చేసిన సేవలు మరువలేనివని నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన నల్లబెల్లి పీహెచ్‌సీ

### తక్షణమే మరమ్మతులు చేపట్టాలి : సిపిఐ మండల కమిటీ





**నల్లబెల్లి, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం అత్యంత ప్రమాదకరంగా మారిందని, నిత్యం సిబ్బంది, రోగుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని సిపిఐ మండల కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం ఉదయం సిపిఐ నాయకులు ఆసుపత్రిని సందర్శించి, భవన పరిస్థితులను పరిశీలించారు. శనివారం రాత్రి విధుల్లో ఉన్న 108 అంబులెన్స్ డ్రైవర్ మరియు సహాయకుడు ఆసుపత్రి భవనంలో నిద్రిస్తుండగా, పైకప్పు (స్లాబ్) పెచ్చులు ఒక్కసారిగా ఊడి పడ్డాయి. అదృష్టవశాత్తూ వారు తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. ఈ ఘటనపై సిపిఐ నాయకులు పరికి కోర్నేలు, మామిళ్ల పెద్ద ఐలయ్య, కడియాల క్రాంతి కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలం కావడంతో భవనం మరింత బలహీనపడే అవకాశం ఉందని, పైకప్పు పెచ్చులు డాక్టర్లు, సిబ్బంది మరియు రోగులపై పడితే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి భవన మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే, వర్షాలకు ఆసుపత్రి ఆవరణ బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని, ఆవరణలో సీసీ రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బట్టు సాంబయ్య, పరికి కోర్నేల్, కడియాల క్రాంతి కుమార్, మామిళ్ల పెద్ద ఐలయ్య, ఎంసిపిఐ(యు) నాయకులు దామ సాంబయ్య, మార్తా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మహబూబాబాద్, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుండి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన పిదప తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

**ఖమ్మం, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాధా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు, తదితరులున్నారు.



# ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఆర్టీఏ కొరడా..!



### నిబంధనలు పాటించని బస్సులపై వేటు - మొత్తం తొమ్మిది వాహనాలపై చర్యలు

**నర్సంపేట, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట నిబంధనలు ఉల్లంఘించిన బస్సులపై రవాణా శాఖ అధికారులు పోలీస్ అధికారులు కేసులు నమోదు చేయడంతో పాటు, ఫిట్‌నెస్ లేని పలు పాఠశాలల వాహనాలను సీజ్ చేశారు. నిబంధనలు పాటించని వాహనాల్లో పిల్లలను పంపించవద్దని, ఈ విషయంలో పాఠశాల యాజమాన్యాలతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులపై ఆర్టీఏ, స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఉదయం 9గంటలకు మొదలైన తనిఖీలు 12 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ రోడ్ వైపున గల అక్షర, బిట్స్ పాఠశాల బస్సులను రోడ్డుపై ఆపేసి తనిఖీలు చేశారు. పలు బస్సులు నిబంధనలు పాటించడం లేదని గుర్తించారు. 40 మంది విద్యార్థులను తీసుకెళ్లాల్సిన బస్సుల్లో 52 మందిని తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. మూడు బస్సులకు జరిమానా విధించారు. అనంతరం గీతాంజలి డీజీ పాఠశాలకు చేరుకుని అన్ని బస్సులను, మినీ బస్సులను తనిఖీ చేశారు. ఫైర్ ఎక్స్‌ట్రీమ్ గీషర్ లు 2022లో ఫిల్ చేసినట్లు గుర్తించారు. 2024లో మళ్లీ రీఫిల్ చేయాల్సి ఉన్నప్పటికీ చేయలేదన్నారు. ప్రథమ చికిత్స కిట్లు సరైనవి లేనట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఫిట్నెస్ లేని రెండు వాహనాలను స్టేషన్ కి తరలించారు. ఎల్లో ప్లేట్ లేని వాహనాలు సైతం విద్యార్థుల తరలింపులో వాడుతున్నట్లు గుర్తించారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు సరిగ్గా లేవని గుర్తించారు. అనంతరం డఫోడిల్స్ పాఠశాలలో సైతం బస్సులను తనిఖీ చేశారు. మొత్తంగా తొమ్మిది బస్సులపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఉదయ్ కుమార్ సహా నర్సంపేట సీఐ శ్రీనివాస్, ఎస్సై అరుణ్ సహా పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

#### పాటించాల్సిన అర్హతలివే..!

15 ఏండ్లు దాటిన బస్సుల్లో స్కూలు పిల్లలను తీసుకెళ్లకూడదు. ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఆర్టీవో కార్యాలయం నుండి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలి. ప్రతీ బస్సు యెల్లో రంగులో ఉండాలి. బస్సు ముందు వెనక స్కూల్ బస్సు అని, పాఠశాల పేరు, ఫోన్ నెంబర్ స్పష్టంగా రాసి ఉండాలి. బస్సుకు అత్యవసర కిటికి, నార్మల్ కిటికీలకు అడ్డంగా గ్రిల్స్ ఉండాలి. బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి. అగ్ని మాపక యంత్రాలు రెండు ఉండాలి. సీట్ల సామర్థ్యం 40 కన్నా ఎక్కువ విద్యార్థులను తరలించ కూడదు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు వారి భద్రత కోసం అటెండర్ తప్పనిసరిగా ఉండాలి. దాదాపు 5ఏండ్ల అనుభవం కలిగిన డ్రైవర్స్ మాత్రమే బస్సును నడపాలి. అతనిపై ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల కేసులు వంటివి ఉండొద్దు. అతను యూనిఫాం, నేమ్ ప్లేట్ ధరించి ఉండాలి.





## సంక్షేమ హాస్టళ్లకు కొత్త పరుపులు అందించాలి

### బీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాసరి రాజశేఖర్

**ఖమ్మం, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి చిలుముల అజయ్, నవీన్, కోలా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ... జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని . 2017లో ప్రభుత్వం పంపిణీ చేసిన పరుపులనే ఇప్పటికీ విద్యార్థులు ఉపయోగిస్తున్నారని, వాటి కాలం చెల్లిపోయి ఐదు సంవత్సరాలు అవుతుందని దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా వాడుతున్న ఆ పరుపులు పూర్తిగా చినిగిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు ప్రశాంతంగా నిద్రించలేక ఆరోగ్య పరమైన సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని విద్యార్థినీ విద్యార్థులు పూర్తిస్థాయిలో నిద్రపోకపోవడం వలన వారు విద్య పైన ఏకాగ్రత చూపు లేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నివసించే విద్యార్థులు అత్యంత పేద, వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారని, వారికి కనీస వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. అయితే ఇప్పటికీ పాత, పనికిరాని పరుపులతోనే విద్యార్థులు కాలం గడపాల్సి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో వెంటనే కొత్త, నాణ్యమైన పరుపులను పంపిణీ చేయాలని, అలాగే విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందిచారు.

## మామిడిగుండాల సీలింగ్ భూముల సర్వే చేపట్టి రైతులకు పట్టాలు ఇవ్వాలి

### ఆర్డీఓకు అఖిలపక్ష భూ పరిరక్షణ కమిటీ వినతి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూలై 6 (పీపుల్స్ డైరీ) :** మామిడిగుండాల సీలింగ్ భూములకు సమగ్ర సర్వే నిర్వహించి డివిజన్ పూర్తి చేయడంతో పాటు, గత 60 ఏళ్లుగా సాగు చేస్తున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని, ఇప్పటికే పట్టాలు కలిగిన రైతులకు భూములను కేటాయించాలని, భూదాన భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ మామిడిగుండాల భూ పరిరక్షణ కమిటీ (అఖిలపక్షం) ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ బి. మధుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా భూములను సాగు చేస్తున్న రైతులు యాజమాన్య హక్కుల కోసం ఎదురుచూస్తున్నారని, సీలింగ్, భూదాన భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే సర్వే చేపట్టి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్డీఓ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి వారం రోజుల్లో పరిష్కార దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు, సీపీఐ నాయకుడు బొప్పిసెట్టి సత్యనారాయణ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకుడు ఆర్.ఎస్. బోస్, ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామటెంకి అశోక్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు దుగ్గారపు వీరభద్రం, తుపాకుల నాగేశ్వరరావు, బాసిపాక రవి, ఎదలపల్లి సత్యం, ఈసం కృష్ణ, మూతి కృష్ణ, ఎట్టి వీరభద్రం, ఆంజనేయులు, ఎనగంటి అర్జున్‌రావు, ప్రభాకర్, జబ్బా అంజయ్య, మూతి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యం

## మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన డీజీపీ సి.వి.ఆనంద్





**మణుగూరు, జులై 6(పీపుల్స్ డైరీ) :** జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన మెరుగైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో మణుగూరులో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, పోలీసు శాఖ ఉన్నతాధికా రులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సహకారంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ సమర్థవంతం గా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించగలుగు తున్నామని డీజీపీ తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తు, సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల విచారణ వంటి అంశాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సమాజాన్ని వినాశన దిశగా నడిపిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలను ఈ ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈగల్ (జూూ+ూజు) వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ రహదారి ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే ముఠాలను తీవ్రవాదుల మాదిరిగానే పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ నూతన పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్‌లో కల్పించిన ఆధునిక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలందించడంలో జిల్లా యంత్రాంగం పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ నూతన పోలీస్ స్టేషన్ దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం డీజీపీ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు స్నేహపూర్వక, పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

### చింతకాని మండలం జగన్నాథపురం వద్ద సభా వేదిక ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్



**ఖమ్మం, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం (మత్కెపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బంది చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు. వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.



## కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి అరెస్ట్

**ఖమ్మం, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** చెడు వ్యసనాలకు బానిసయి, వివిధ నేరాలకు పాల్పడుతూ... పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చిన కొత్తపల్లి సీతారాములుఏజాన్ మార్క్ తండ్రి రాములు ఏరాయప్ప నివాసం అంబేద్కర్ నగర్ కాలనీ కల్లూరు అనే వ్యక్తి ప్రస్తుతం తన వద్ద చెడు వ్యసనాలకు సరిపడ డబ్బులు లేకపోవడంతో అతను కుటుంబంతో సహా ఉంటున్న ఇల్లు అమ్మకానికి బేరాలు తీసుకొస్తుండగా అతని భార్య, కుమారుడు కిరణ్ కుమార్ ఒప్పుకోకపోవడంతో, పలుమార్లు కుమారుడిని ఇల్లు ఖాళీ చేయమని చెప్పినా వినకపోవడంతో, కుమారుడిని చంపితేనే అతడికి ఇల్లు అమ్ముకోవడం వీలు పడుతుందని భావించి, ముందస్తు ప్లాన్ ప్రకారం సదరు నిందితుడు సీతారాములు జులై 3న సాయంత్రం తన కుమారుడిని కల్లూరు లో ఉన్న ఒక బెల్ట్ షాప్ కి తీసుకువెళ్లి మద్యం తాపించి మరలా ఇంటికి తీసుకొని వెళ్లి అతను మద్యం మత్తులో గాఢ నిద్రలో మంచంపై పడుకొని ఉండగా, సీతారాములు ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం కిరణ్ కుమార్ తలపై రోకలి బండతో గట్టిగా మోది, గాయపరచగా సదరు కిరణ్ కుమార్ రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుచుండగా, అతడు చనిపోయాడని భావించి సీతారాములు తన యొక్క ఆటోలో అక్కడి నుంచి పరారై, గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్లోని తిరువూరు, విస్సన్నపేట ప్రాంతాలలో తిరుగుతూ... సోమవారం కల్లూరు వైపునకు ఆటోలో వస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు అతని కోసం వెతుకుతున్న పోలీస్ బృందం సోమవారం ఉదయం సమయంలో ముగ్గు వెంకటాపురం గ్రామము వద్ద అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి ఆటో, నేరానికి ఉపయోగించిన రోకలి బండ, కత్తిని మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేసి ముద్దాయిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. తదుపరి ముద్దాయిని రిమాండ్ నిమిత్తం ఏజె ఎఫ్సిఎం సత్తుపల్లి వారి వద్ద హాజరు పరుచబడుతుంది.

# బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జూలై 6 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెనుబల్లిలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సయ్యద్ యూసుఫ్, రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.వి. నారాయణమూర్తి, హౌసింగ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన పి.సాయిరాం రెడ్డి, పశుసంవర్ధక శాఖ పరిధిలో మధిర ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఎస్. చంద్ర భగీరథి దేవి, రెవెన్యూ శాఖలో గిర్దావర్‌గా పనిచేసిన అల్లం రవికుమార్, విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన షేక్ మదార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన అయూబ్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన కె.వెంకన్న, గిరిజన సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన షేక్ హసన్ పాషా, ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన తేజావత్ పెంటయ్య, జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన ఎం.సిద్దిక్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com